

16లో

## నరక కూపాలుగా గురుకులాలలు..

- ◆శ్రీవర్షిత మృతిపై ప్రభుత్వ సమగ్ర విచారణ జరిపించాలి
- ◆ఎంపి ఈటల రాజేందర్ డిమాండ్
- ◆నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 01 నవంబర్ 2025 16 పేజీలు





2లో

మాయమైపోతున్న ప్రకృతి అందాలు.. గ్రానైట్ విధ్వంసంతో... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కను మరుగైన సుమారు 150 కొండల కన్నీటి గాధకు అక్షరం రూపం ఇస్తే అది ఇలానే ఉంటుందేమో బహుశా.... ఒక నాడు ఆ ప్రాంతమే కేంద్రంగా శాత వాహనులు పరిపాలించిన ఖిల్లా అది... ఆ ప్రాంతం గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. పర్యావరణ అందాలకు పుట్టినిల్లు ఆ ప్రాంతం అందుకే ఒక నాడు శాతవాహనులు ఎలగందుల ప్రాంతాన్ని కోటగా ఏర్పాటు చేసుకొని మరి పరిపాలించారు. అయితే శాతవాహనులు పరిపాలించిన.. శాతకర్ణి పర్యటించిన. జైనులు తిరుగాడిన.... బౌద్ధులు విరామం తీసు కున్న.. ఈ ప్రాంతంపై.. .మైనింగ్ మాఫియా విధ్వంసంపై వార్త కథనం..

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త

రాయల్టీ నిధులు ఎక్కడ...

అడిగే దిక్కులేక అడ్డగోలు దోపిడీ

అంతరించిపోతున్న ప్రకృతి అందాలు

## ప్రజల్లో జాతీయ ఐక్యతా స్ఫూర్తి నింపడమే లక్ష్యం

### రన్ ఫర్ యూనిటీ గ్రాండ్ సక్సెస్ సిపి గౌస్ ఆలం



2లో

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: భారత దేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, ఖిరాష్ట్రీయ ఏక్తా దివస్ఖి (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కిలోమీటర్ల ఖిరన్ ఫర్ యూనిటీఖి కార్యక్రమం విజయ వంతమైంది. ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పరుగులో యువత, క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని జాతీయ సమైక్యత పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.

## ప్రభుత్వానికి బడి పిల్లల ఉసురు తాకుతుంది..

## శ్రీవర్షిత కుటుంబానికి అండగా ఉంటాం





2లో

### జాగృతి అధ్యక్షురాలు కవిత..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వివక్షత, పట్టింపులేని తనం వల్ల గురుకులాలలో అజామాయిషీ కొరవడడంతో రెండు సంవత్సరాల కాలంలో 110మంది విద్యార్థులు మృతి చెందారని, ఈ రాష్ట్ర సర్కారుకు బడి పిల్లల ఉసురు తాకుతుందని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేసారు.

# చక్రం తిప్పిన మైనింగ్ మాఫియా

**రాయల్టీ నిధులు ఎక్కడ... అడిగే దిక్కులేక అడ్డగోలు దోపిడీ**

**అంతరించిపోతున్న ప్రకృతి అందాలు**

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:**

మాయమైపోతున్న ప్రకృతి అందాలు..గ్రానైట్ విధ్వంసంతో...ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కనుమరుగైన సుమారు 150 కొండల కన్నీటి గాథకు అక్షరం రూపం ఇస్తే అది ఇలానే ఉంటుందేమో బహుశా.... ఒక నాడు ఆ ప్రాంతమే కేంద్రంగా శాతవాహనులు పరిపాలించిన ఖిల్లా అది...ఆ ప్రాంతం గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. పర్యావరణ అందాలకు పుట్టినిల్లు ఆ ప్రాంతం అందుకే ఒక నాడు శాతవాహనులు ఎలగందుల ప్రాంతాన్ని కోటగా ఏర్పాటు చేసుకొని మరి పరిపాలించారు. అయితే శాతవాహనులు పరిపా లించిన.. శాతకర్ణి పర్యటించిన. జైనులు తిరుగాడిన... బౌద్ధులు విరామం తీసుకున్న.. ఈ ప్రాంతంపై.. .మైనింగ్ మాఫియా విధ్వంసంపై వార్త కథనం....

**పచ్చని పల్లెలో విధ్వంసం:**

గ్రానైట్ మాఫియా కరీంనగర్ జిల్లాలో చక్రం తిప్పిన తీరు చూస్తుంటే ప్రజలు స్థానిక పాలకులు కూడా ముక్కున వేలు వేసుకోవాల్సిందే. సహజంగా ఎక్కడైనా ప్రకృతి వనరులు ప్రజల అవసరం కోసం వినియోగించాల్సి వస్తే వాటిని అనుమతి మేరకు మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది.. ఆ ప్రాంతంలో ప్రకృతి వనరులను వినియోగించుకున్నందుకుగాను గ్రామాలకు పన్ను చెల్లించాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. సీనరేజీ నిధులు కింద ఆయా ప్రాంతంలోని గ్రామపంచాయతీలకు పన్ను చెల్లించి వనరులను తరలించాల్సి ఉంటుంది. గ్రానైట్ తవ్వకాలు జరిపే ఆ గ్రామంతో పాటు జిల్లా పరిషత్, మండల ప్రజాపరిషత్ కు సినరేజి నిధులు వినియోగించాల్సి ఉంటుంది. అయితే ఉమ్మడి రాష్ట్రంలో ఈ నిబంధనలను పక్కనపెట్టి స్థానిక గ్రామ పంచాయతీలకు కాకుండా నేరుగా ప్రభుత్వానికే పన్ను చెల్లించేలా అనధికార చట్టాలను అమలు చేశారు. ఫలితంగా ప్రకృతి వనరులను తరలించే మైనింగ్ మాఫియా స్థానిక అవసరాలను పట్టించుకోకుండా ఎలాంటి పన్నులు చెల్లించకుండా దోపిడీకి తెరలేపింది. గతంలో ఆయా గ్రామాలకు పన్నులు చెల్లించకుంటే స్థానిక ప్రజలు,స్థానిక పాలకులు నిలదీసే అవకాశం ఉండేది. కానీ అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసిన అనధికార నిబంధనలతో స్థానికులకు మాట్లాడే అవకాశం లేకుండా చేసి అందిన కాడికి దోచుకునేందుకు మైనింగ్ మాఫియా ఏళ్ల తరబడిగా విధ్వంసం సృష్టిస్తూనే ఉంది.

**ప్రజలకు నిద్ర కరువు:**

సహజసిద్ధ గుట్టల(కొండల) విధ్వంసం....ఊళ్లకు ఊళ్లే నాశనమవుతున్నాయి. ఎత్తైన గుట్టలను ఏళ్లతరబడి చాలా లోతు వరకు తవ్వి అలానే వదిలేస్తున్నారు. గ్రానైట్ వల్ల నిత్యం నిద్ర లేక అనేక పల్లెలు తల్లడిల్లుతున్నాయి. ముందుగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని మాయమాటలు చెప్పి మెల్లగా తవ్వకాలు చేపట్టి ఆ తర్వాత ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి పోలీస్, రాజకీయ పలుకుబడితో గ్రామాన్నే శాసించే పరిస్థితి ఉన్నట్లు విమర్శలు లేకపోలేదు.ఒక్క ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దాదాపు 90 గ్రామాలు గ్రానైట్ బాధిత గ్రామాలే. ఏ పల్లెకు వెళ్లినా సహజ వనరుల విధ్వంసమే. ఖనిజ, ఇతర సహజ వనరులు ఇసుక, గ్రానైట్, కటింగ్ పాలిషింగ్ పరిశ్రమలు,



కంకర క్వారీలు ఏ ప్రాంతంలో ఉంటాయో వాటి వినియోగం ద్వారా వచ్చే సీనరేజ్ నిధులు ఆ ప్రాంతంలోని స్థానిక (గ్రామ, మండల, జడ్పీ) సంస్థల అభివృద్ధికి కేటాయించాల్సి ఉంటుంది.కానీ అలా జరగడం లేదు...గ్రానైట్ మాఫియాకిప్పుడు ఒకరిద్దరే కాదు....ఏకంగా ఊళ్లకు ఊళ్లు బాధితులవుతున్నాయి. గ్రామపంచాయతీలకు రావాల్సిన రాయల్టీ కూడా రాకపోవడంతో సర్పంచ్ లు ఒకప్పుడు న్యాయ పోరాటం చేశారు. గ్రానైట్ మాఫియాపై జనం,రాయల్టీ నిధులపై ప్రజాప్రతినిధుల పోరాటం చేపట్టి కోర్టులకు కూడా వెళ్లిన విషయం విదితమే...

**పన్నులు ఎగవేత:**

స్థానిక ప్రజలు,పాలకులు కొంతమంది ఈ అనధికార నిబంధనలపై కోర్టును ఆశ్రయించినప్పటికీ అధికారం చేపట్టిన నాయకులను తమ చెప్పు చేతల్లో ఉంచుకొని పన్నులు ఎగవేసి కోట్లకు పడగలెత్తినట్లు ఆరోపణలు లేకపోలేదు. దోచుకున్న సొమ్ముతో అధికారంలో ఉన్నవారిని అండగా ఉంచుకొని ఇటు ప్రజలను,అటు ప్రభుత్వాలను నిండా ముంచిన చరిత్ర కరీంనగర్ మైనింగ్ మాఫియాదే అంటే నమ్మలేని నిజం అనిపించవచ్చు.కానీ అదే నిజం.వేలకోట్ల వ్యాపారం చేసి అడ్డదారుల్లో ప్రభుత్వానికి పన్నులు ఎగవేసి స్థానిక ప్రజలకు మాత్రం అరచేతిలో వైకుంఠం చూపించిన ఘనత గ్రానైట్ వ్యాపారులకు మాత్రమే దక్కుతుంది. మానేరు నది తీర ప్రాంతంలో ఉండి మూడు పంటలు పండించి నాలుగు వేళ్లు నోట్లోకి వెళ్లిన రైతులు నేడు గ్రానైట్ బండల మాటున చేస్తున్న విధ్వంసానికి ప్రత్యక్ష సాక్షులుగా నిలిచారనే చెప్పుకోవచ్చు.గ్రానైట్ వ్యాపారం పక్కనపెట్టి దాని ఊసేత్తకుండా అధికారం చేతుల్లో పెట్టుకొని అభివృద్ధి పేరిట గ్రామాలను చెప్పు చేతుల్లో ఉంచుకొని కోట్లకు పడగలెత్తిన మైనింగ్ మాఫియా అక్రమాలను కేంద్ర దర్యాప్తు సంస్థలు వెలికి తీసిన... జరిమానాలు విధించిన.....నయా పైసా చెల్లించకుండా దశాబ్ద కాలంగా నిరంతరం దోపిడీకి పాల్పడుతున్న గ్రానైట్ మాఫియాపై ప్రశ్నించేందుకు అడ్డు లేకుండా పోయింది.

**రాయల్టీ నిధులు కోసం కోర్టులో కేసు వేశాను:**

**కడారి శ్రీనివాస్ (మాజీ ఎంపీటీసీ, ఆసిఫ్ నగర్)**

మా గ్రామానికి రావలసిన సుమారు 17 కోట్ల 23 లక్షల రాయల్టీ నిధుల కోసం 2017సంవత్సరంలో హైకోర్టునుఆశ్రయించడం జరిగింది. అప్పుడు హైకోర్టు రాయల్టీ డబ్బును చెల్లించాలని,అప్పటి కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ మా గ్రామానికి రావలసిన నిధులు మంజూరు కాలేదు,మా గ్రామంలో జరిగిన వేరే ఇతర పనులను ఈ నిధులతో చేసినట్లు చూపించే ప్రయత్నం అప్పటి ప్రభుత్వం చేసింది.ఈ విషయంలో మరోసారి కోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్నాను.

# ప్రభుత్వానికి బడి పిల్లల ఉసురు తాకుతుంది..

# శ్రీవర్షిత కుటుంబానికి అండగా ఉంటాం : జాగృతి అధ్యక్షురాలు కవిత..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వివక్షత, పట్టింపులేని తనం వల్ల గురుకులాలలో అజామాయిషీ కొరవడడంతో రెండు సంవత్సరాల కాలంలో 110మంది విద్యార్థులు మృతి చెందారని, ఈ రాష్ట్ర సర్కారుకు బడి పిల్లల ఉసురు తాకుతుందని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేసారు. శుక్రవారం హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీవర్షిత 10వ తరగతి విద్యార్థిని గత నాలుగు రోజుల క్రితం వంగర గురుకుల పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడగా, శుక్రవారం శ్రీవర్షిత కుటుంబాన్ని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాంపూర్ గ్రామానికి మృతి చెందిన విద్యార్థినీ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ తల్లిదండ్రులు, బంధువులు కవితపై పడి బోరున విలపించారు. వంగర గురుకుల పాఠశాలలో చదువుతున్న శ్రీవర్షిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై కవిత ఆమె తల్లిదండ్రులను మరింత లోతుగా అడిగి తెలుసుకున్నారు. ముందుగా శ్రీవర్షిత చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీవర్షిత తల్లిదండ్రులను కవిత ఓదారుస్తు ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్ల గురుకులాలలో చదివే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అనేక చోట్ల పాముకాటుకు, తేలుకాటుకు, ఎలుకల కాటుకు సుచి, శుభ్రత లేక రోగాల భారిన పడిన విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికి 110 మంది విద్యార్థులు మృతి చెందిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖకు ఈరోజు వరకు మంత్రి లేడని, ఆ శాఖను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని కవిత ఎద్దేవ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం కక్షలకు, కర్యాపన్యాలకు పాల్పడుతూ ప్రతిపక్షాలపై, ప్రత్యర్థులపై సిట్ వేసే ప్రభుత్వం గురుకులలో చనిపోతున్న విద్యార్థుల చావులకు గల కారణాలపై తక్షణమే సిట్ వేసి శ్రీవర్షిత మృతిపై నిజానిజాలు తేల్చాలని కవిత డిమాండ్ చేసారు. శ్రీవర్షిత గురుకుల పాఠశాలలోనే చదువులో మొదటి ర్యాంకులో ఉన్నప్పుడు తోటి విద్యార్థులకు ఒక నాయకురాలుగా ఉన్నప్పుడు ఆమె ఎందుకు ఆత్మహత్య చేసుకోవడం చెప్పకపోవడం దారణమని కవిత ఆవేదన వ్యక్తం చేసారు. శ్రీ వర్షిత తల్లిదండ్రులకు అమ్మాయి ఫోన్ చేసిన గంటలోనే ఆత్మహత్యలకు పాల్పడడం వెనుక ఎన్నో అంతుచిక్కని అనుమానాలకు దారి తీస్తుందని కవిత ఆరోపించారు. విద్యార్థినీ శ్రీవర్షిత ఆత్మహత్యకు పాల్పడడం, ఆమె తల్లిదండ్రులకు తీరని దు:ఖం మిగిల్చిందన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తన సొంత నియోజకవర్గంలోని ఒక విద్యార్థినీ ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఇప్పటి వరకు విచారణ చేపట్టకపోవడం దారణం అన్నారు. గురుకులాలలో చదివే విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారో..? ప్రభుత్వం తెలుసుకునే అవసరం లేదా..? అని కవిత సూటిగా ప్రశ్నించారు. విద్యార్థి మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వ సమగ్ర విచారణ జరిపియ్యకపోతే.. ఆ కుటుంబానికి న్యాయం జరగకపోతే తెలంగాణ జాగృతి స్పందించి ప్రభుత్వంపై న్యాయ పోరాటం చేస్తుందని కవిత హెచ్చరించారు.






# ప్రజల్లో జాతీయ ఐక్యతా స్ఫూర్తి నింపడమే లక్ష్యం

**రన్ ఫర్ యూనిటీ గ్రాండ్ సక్సెస్ సిపి గౌస్ ఆలం**

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** భారత దేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, ఖిరాష్ట్రీయ ఏక్తా దివస్ఖి (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కిలోమీటర్ల ఖిరన్ ఫర్ యూనిటీఖి కార్యక్రమం విజయవంతమైంది. జాతీయ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పరుగులో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని జాతీయ సమైక్యత పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడు తూ, భారతదేశాన్ని సంఘటితం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ గొప్పతనమని, ఇది మన సంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీ యమని, ఆయన ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. ఖిరన్ ఫర్ యూనిటీఖి వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత పట్ల చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించి, యావత్ భారతావని లోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించినప్పుడే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా కరీంనగర్ నగరంలో జాతీయ ఐక్యతా స్ఫూర్తి, దేశభక్తి వెల్లివిరిశాయని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత, కాళోజి అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్, దాశరథి అవార్డు గ్రహీత అన్నవరం దేవేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు మరియు కమీషనరేటులోని అన్ని విభాగాల పోలీసు అధికారులు, వివిధ కళాశాల విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్ దేశాన్ని ఏకతాటిపై తెచ్చారు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** సర్దార్ పటేల్ దేశాన్ని ఏకతాటిపై తెచ్చారు అనీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ శఅశోక్ కుమార్ జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సంద ర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరిం చుకొని (ఐక్యత పరుగు) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోలీస్ అధికారులు, విద్యార్థులు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ఐక్యత పరుగు న్యూ బస్ స్టాండ్, ఆర్డీవో చౌరస్తా, ఓల్డ్ బస్ స్టాండ్ మీదుగా మినీ స్టేడియం వరకు కొనసాగింది. అలాగే, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇదే తరహా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ !!"సర్దార్ పటేల్ దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఐక్యత సూత్రధారి. ఆయన స్ఫూర్తితో మనమూ సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలి అన్నారు. ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యతను తీసుకోవాలి" అన్నారు. కార్యక్రమం ద్వారా దేశ భక్తిని, ఐక్యతను ప్రజల్లో ,యువతలో జాతీయతా భావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం" అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది" అని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, సి.ఐ లు రవి, కరుణాకర్, అలాగే ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు,



# భవన నిర్మాణ పనులుపనులు త్వరగా పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ రాజ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రాజ గౌడ్ పేర్కొన్నారు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) నిధుల ద్వారా మంజూరైన నూతనంగా నిర్మిస్తున్నఅంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవన పనులను మరియు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులపై అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ కలెక్టరేట్లో శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) నిధుల ద్వారా మంజూరై నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ, గ్రామ పంచాయతీ,15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలతో పాటు త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి త్వరగా అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈపిఆర్ లక్ష్మణ్ రావు,జిల్లా హౌసింగ్ పిడి ప్రసాద్, అదనపు డిఆర్డీవో మదన్ మోహన్,ఎంపీడీవోలు పాల్గొన్నారు.




## సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశాన్ని ఒకటిగా నిలిపిన మహనీయుడు

ఎస్సై గుంగటి సతీష్

బుగ్గారం ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని రన్ ఫర్ యు ఐక్యత పరుగు కార్యక్రమం ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు, మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఎల్ల నాగలి కూడలి వద్ద ప్రారంభమైన ఈ ఐక్యత పరుగు తెలంగాణ గ్రామీణ బ్యాంకు, బుగ్గారం మండల కేంద్రం నుండి బస్ స్టాండ్ మీదుగా పూరి చివర ఉన్న మర్రి వరకు కొనసాగింది. సర్దార్ పటేల్ 150 వ జయంతి వేడుకల్లో భాగంగా ఎస్ఐ సతీష్ సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి వివరించారు దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఐక్యత సూత్రధారి. ఆయన స్ఫూర్తితో మనమూ సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలి. ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యతను తీసుకోవాలి. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం ద్వారా దేశ భక్తిని, ఐక్యతను ప్రజల్లో, యువతలో జాతీయతా భావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది అన్నారు.

## వరి ధాన్యం చోరీకి ఇద్దరు దొంగల యత్నం

ఒక దొంగను పట్టుకున్న రైతులు ...మరో దొంగ పరార్

దొరికిన దొంగకు దేహశుద్ధి...పోలీసులకు అప్పగింత

మానకొండూర్: ప్రభాతవార్త:





ధాన్యం కొనుగోలు కేంద్రంలో రాత్రి వరి ధాన్యం దొంగిలించేందుకు వచ్చిన మానకొండూర్ కు చెందిన ఇద్దరు దొంగలను రైతులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మానకొండూర్ పోలీసులు,రైతులు తెలిపిన వివరాల మేరకు... మానకొండూర్ మండలం రంగపేట గ్రామ శివారులో ఇటీవల ప్రారంభించిన ఐకెపి కొనుగోలు కేంద్రంలో రంగపేట గ్రామానికి చెందిన రైతులు శ్రీనివాస్ రెడ్డి,రాజిరెడ్డి అనే రైతులతో పాటు మరి కొందరు రైతులు ధాన్యం విక్రయించేందుకు తీసుకువచ్చి కుప్పలుగా పోసి ఉంచారు.గురువారం అర్ధరాత్రి ఏపీ 15 టిఏ 0946 నెంబర్ గల టాటా ఏసి వాహనంలో ఇద్దరు దొంగలు రైతుల వద్ద కుప్పల వద్దకు వచ్చి 20 సంచుల్లో వడ్లను నింపి వాహనంలో ఎక్కిస్తుండగా గ్రామ రైతులు పట్టుకున్నారు.దొంగలను పట్టుకునే ప్రయత్నంలో ఇద్దరిలో ఒక దొంగ పరార్ అయ్యాడు.మరొక దొంగను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.పట్టుబడిన దొంగ మానకొండూర్ కు చెందిన షాబాజుద్దీన్ అని తెలిపారు.దొంగలు ధాన్యం దొంగతనానికి ప్రయత్నం చేసిన ధాన్యం విలువ సుమారు రూ.1 లక్ష ఉంటుందని రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.మానకొండూర్ సీఐ సంజీవ్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజాసేవలో యువ నాయకుడు

అధికారులు, ఎమ్మెల్యే సహకారంతో తాగునీటి మోటార్ ఏర్పాటు

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని బీర్పూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు ఏనుమట్ల హరీష్ ప్రజాసేవలో నిత్యం ఉంటూ ప్రజల ఆదరాభిమానాలను చురగొంటున్నారు. బీర్పూర్ గ్రామంలోని 12వ వార్డ్ (సిరిపురం లో )గత వారం రోజుల నుండి మోటారు చెడిపోయి త్రాగు నీరు రాకపోవడం వలన చాలా ఇబ్బంది పడుతున్న విషయం ప్రజల ద్వారా గ్రామ మాజీ ఉప సర్పంచ్ అయిన హరీష్ దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించి ప్రజల మంచినీటి సమస్య తీర్చలని నిర్ణయించుకుని సంబంధిత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను సంబంధిత అధికారులు మరియు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన అధికారులు ప్రజల నీటి సమస్యను తీర్చడానికి మోటార్ ఏర్పాటు చేశారు. తమ వార్డులో సమస్య ఉందని తెలుపగానే వెంటనే స్పందించి సమస్య తీర్చడానికి అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి మరియు అధికార్లకు. మరియు మాజీ ఉపసర్పంచ్ ఏనుమాట్ల హరీష్ కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరాగాంధీ 41 వ వర్ధంతి వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువరి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మొట్టమొదటి భారతదేశ మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 41వ వర్ధంతి వేడుకలు శుక్రవారం రోజున నిర్వహించారు. దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన సంస్కరణలను గుర్తుచేసుకొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగురి మహిపాల్ రెడ్డి, చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కే డి సి బి మాజీ డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు రాజేందర్, రవి, జితేందర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, రమేష్, గంగయ్య, స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కే. వేణు మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచారని ఆయన నాయకత్వ లక్షణాలను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ వేడుకలో అధ్యాపకులు జైపాల్ రెడ్డి, ప్రమోద్, బాలకృష్ణ రెడ్డి, జయశీల, అనిల్, తిరుపతి, నర్సయ్య, సుమన్, శ్యాం కుమార్, దీక్షిత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## యువకుడు గడ్డిమందు తాగి మృతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో విషాద ఘటన చోటుచేసుకుంది ఓదెల గ్రామానికి చెందిన అయిలు రవి తేజ (25) గడ్డిమందు తాగి మృతిచెందాడు వివరాల ప్రకారం, రవి తండ్రి అయిలు శ్రీనివాస్ మృతి చెందగా, ఆ సంఘటనతో తీవ్ర మానసిక ఆవేదనకు గురైన రవి మద్యం అలవాటు పడ్డాడు తల్లిదండ్రుల వృత్తి కూలి పని. తల్లి అయిలు చంద్రకళ తన ఇద్దరు కుమారులతో జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో అక్టోబర్ 23న మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం సేవించి, అనంతరం ఇంట్లో ఉన్న గడ్డిమందు తాగడం వలన ఆ సమయంలో తల్లికి ఫోన్ చేసి తాను గడ్డిమందు తాగినట్లు తెలిపాడు. షాక్‌కు గురైన తల్లి అయిలు చంద్రకళ, బంధువులు నాగపురి పైడిరాజు, పోగల ప్రవీణ్ సహాయంతో వెంటనే సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం కరీంనగర్‌లోని ఏపెక్స్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అక్టోబర్ 31 ఉదయం 7.30 గంటలకు మృతిచెందాడు.తండ్రి మరణం తరువాత మానసిక క్షోభ, మద్యానికి బానిస కావడం వలనే ఈ ఘటన జరిగిందని కుటుంబసభ్యులు తెలిపారు. సంఘటన పై ఏ ఎస్ ఐ కిషన్ కేసు నమోదు చేయగా పోత్కాపల్లి ఎస్సై దీకొండ రమేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నిర్లక్ష్యం.. అలసత్వంతో నిండు ప్రాణం బలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం... ఇటుక బట్టి యాజమాని అలసత్వం కారణంగా ఓ నిండు ప్రాణం బ్బలైంది. పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామ శివారులోని ఎంఎస్ఆర్ ఇటుక బట్టి సమీపంలో గౌరెడ్డిపేట గ్రామానికి గొర్ల కాపరి దాగటి మల్లేష్ (40) విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. గొర్లు కాస్తున్న క్రమంలో విద్యుత్ తీగలు నేలపై ఉండడంతో అటుగా వెళ్లిన గొర్రెలను మలిపే ప్రయత్నంలో ఇటుక బట్టీలో నిర్లక్ష్యంగా కిందికి ఉన్న విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ సంఘటన స్థలానికి చేరుకున్న వివరాలు సేకరించారు.

## కమ్మరిపేటలో యువరైతు గుండెపోటుతో మృతి

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన యువ రైతు చుక్క రాజేశం (39) గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామస్తుల వివరాల ప్రకారం చుక్క రాజేశం వ్యవసాయ పనులు ముగించుకుని మధ్యాహ్నం భోజనం అనంతరం ఛాతీలో నొప్పి రావడంతో అస్వస్థతకు గురయ్యారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందారు. కుటుంబానికి పెద్దదిక్కు కావడంతో కుటుంబ సభ్యులు, మిత్రుల రోదనలు మిన్నంటాయి. యువరైతు మృతితో గ్రామంలో విషాద ఛాయలు కలుపుకున్నాయి.

## విద్యార్థినికి లాప్‌టాప్ అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



హైదరాబాద్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న కరీంనగర్ జిల్లాకు చెందిన నివేదిత అనే విద్యార్థినికి కెటిఆర్ గిఫ్ట్ స్మైల్ పిలుపులో భాగంగా శుక్రవారం మాజీ మంత్రి, బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావుతో కలిసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాల్ల హరీష్ రెడ్డి ల్యాప్‌టాప్‌ను శుక్రవారం అందజేశారు. విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా, బిఆర్ఎస్ పార్టీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరికో అవన్న హస్తం అందించామని, భవిష్యత్తులో రామగుండం నియోజకవర్గంలోని పేదలకు అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలిచేందుకు ముందుంటామన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**కథలాపూర్, ప్రభాతవార్త :**

కథలాపూర్ మండలం లోని సిరికొండ, కథలాపూర్, పోసానిపేట్, గంబీర్ పూర్, తాండ్రియాల్, ఇప్పపెల్లి, పోతారం, కలికోట, అంబారిపేట్, తుర్తి, బొమ్మెన గ్రామాల్లో ఐకెపి, ప్యాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీష హరి ప్రసాద్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంటర్లలో పోసిన వరి ధాన్యం తడవకుండా ఉండేలా రైతులకు పత్రలు అందు బాటులో ఉంచవలసిందిగా ఆయా సెంటర్ల సిబ్బందికి తెలిపారు. రైతులు కూడా ఎప్పటికప్పుడు తమ ధాన్యపు కుప్పలను పరిశీలించుతూ అప్రమత్తంగా ఉండాలని, సెంటర్లో పోసిన ప్రతి ఆఖరిగింజ వరకు కొనే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. దళారుల వద్దకు వెళ్లి ఆరు నెలలు చెమటోర్చి కష్టపడి పండించిన పంటను తక్కువ రేటుకు అమ్ముకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండీ హాఫీజ్, పిడుగు జలపతి రెడ్డి, జవ్వాజి చౌదరి, ఆకుల శంకర్, జగన్ రావు, వాకిటి రాజారెడ్డి మండళోజి నరేష్ చారి, రమేష్ నాయక్,ఏపీఎం రాజయ్య, ప్యాక్స్ సివోలు అరుణ్ విజయకుమార్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీషర్మెన్ కార్యదర్శి



కల్లెడ గంగాధర్, సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి గోపిడి ధనుంజయ్ రెడ్డి, ప్రధానకార్యదర్శి జవ్వాజి రవి, కథలాపూర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాధాకృష్ణ, ఊరు మాళ్ల కృష్ణమా చారి, లింగారావు, రిక్కల తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ లు పోతు సింధూజ శేఖర్, ధర్మపురి జలంధర్ మాజీ ఉప సర్పంచ్ మార్గం రాజేశం, రంజిత్, రాము, మట్ట గజపు నర్సయ్య, చీరవేణి రెడ్డి, సిరికొండ రాములు, సతీషగౌడ్, సతీష్ చీరవేణి, రమేష్, గంగారెడ్డి, లచ్చుమ్, శేఖర్, సాయి కృష్ణ, అంజాగౌడ్, అంజయ్యయాదవ్, రమేష్ తుక్కాన్నయాదవ్, రాజేష్ నాయక్, గాధం గంగాధర్, గ్రామస్తులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# తుఫానుతో నేలకొరిగిన వరి పంట

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం: జగిత్యాల జిల్లా కలెక్టర్ భరోసా..







**భీమారం, ప్రభాతవార్త :** మొథా తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ భరోసా ఇచ్చారు. నేలవాలిన వరి పంటలను, వర్షాలకు తడిసి రంగుమారిన ధాన్యాన్ని ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ ముందుగా భీమారం మండల కేంద్రంతో మండలంలోని దేశాయిపేట గ్రామంలోని ప్యాక్స్ కొనుగోలు కేంద్రంలో తడిసిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని, కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో గల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తనిఖీ అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్ బి. సత్యప్రసాద్ వర్షాల వల్ల తడిసి మొలకలు వచ్చిన, రంగు మారిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని" ఆయన భరోసా ఇచ్చారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో కప్పి ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొనుగోళ్లలో వేగం పెంచాలని సూచించారు. కలెక్టర్ వెంట కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, భీమారం ఎమ్మార్వో రవికిరణ్, మేడిపల్లి, భీమారం మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# పారశాల ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పారశాల క్రీడా మైదానానికి 15 లక్షల నిధులతో వాకర్స్ ట్రాక్ మూడు లక్షల నిధులతో నిర్మించేందుకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం అగ్రస్థానంలో నిలుస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ నాయకులు ముద్దం తిరుపతి గౌడ్ గుర్రం రమేష్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# యువ నాయకుడు నవీన్ యాదవ్‌ను గెలిపించండి

## ముస్లిం సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి వివేక్ వెంకటస్వామి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** యువ నాయకుడు నవీన్ యాదవ్‌ను గెలిపించాలని, అప్పుడే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్ పరిధిలోని టోలిచౌకి ప్యారమౌంట్ కాలనీలో నిర్వహించిన ముస్లిం సోదరుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, మైనార్టీలు అంటే కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ గౌరవమేనని పేర్కొన్నారు. ఇంకా మూడు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగనుందని, ఈ మూడు సంవత్సరాల్లో మీ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అని సూచించారు. నవీన్ యాదవ్ మీ ఇంట్లో పెద్ద కొడుకులా ఉంటారని, ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తారని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నదని పేర్కొన్నారు.



# కోరుట్ల వార్త

## మండల కేంద్రంలో రన్ ఫర్ యూనిటీ విజయవంతం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ భారత దేశ నిర్మాణంలో చేసిన కృషి జమ్మూ, కాశ్మీర్, ట్రావెంకోర్, జునాగాడ్ లతో పాటు హైద్రాబాద్ విలీనం కావడానికిప్రతేకంగా చేసిన కృషిని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులు యువత ప్రజలు ఉదయం అంబేద్కర్ బొమ్మ నుండి రైల్వే బ్రిడ్జి వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ కార్య క్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల డిపోలో విజిలెన్స్ అవగాహన

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణం లోని ఆర్టీసీ డిపోలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల డిపో గ్యారేజ్ లో విజిలెన్స్ అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఐ, ఏఎంఎఫ్, ఆర్హెచ్సి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా 2కే రన్

**కోరుట్ల, ప్రభాతవార్త :**



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2కే రన్ ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని శ్రీ మురళీకృష్ణ ఆలయం నుండి నంది చౌరస్తా వరకు 2కె రన్ చేపట్టారు. స్టాచ్యూ ఆఫ్ యూనిటీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా అతన్ని స్మరించుకుంటూ రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రామ్ని నిర్వహించినట్లు ఎంపీడీవో రామకృష్ణ, ఎస్సై చిరంజీవి తెలిపారు. ఈ రన్ సుమారు 120 మంది టిఎస్ ఆర్డబ్ల్యుఎస్ విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారువిప్లవాత్మక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించి, భారతదేశాన్ని ఏకతాటిపైన నిలిపిన ధీశాలి, మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారు.ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామీణ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న గరిబీ హటావో వంటి సంక్షేమ కార్యక్రమాలు, బ్యాంకుల జాతీయకరణ వంటి ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక నిర్మాణంలో కీలక మలుపులు అయ్యాయి.31 అక్టోబర్ 1984లో ప్రాణత్యాగం చేసినా, ఆమె ఆలోచనలు, సేవలు, దేశాభిమానం మనలో



నేటికీ జీవిస్తూనే ఉన్నాయి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిరి నాగభూషణం, కోల శ్రీనివాస్, రవీందర్ రావు,ఏనుగు మల్లారెడ్డి, నక్కల రవీందర్ రెడ్డి ,రాజిరెడ్డి ,శేఖర్ గౌడ్ ,చెట్పల్లి సుధాకర్, రామ్మోహన్ రావు, శ్రీనివాస్ రెడ్డి ,మహేశ్వర రావు, ముత్తన్న, మల్లన్న, గంగారెడ్డి, కత్రోజ్ గిరి,రంగు మహేష్, రాజేశ్వర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బోనగిరి నారాయణ,చాంద్ పాషా, సత్తన్న, ఫిరోజ్ ,స్వామి,రాజు, క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలి

బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:



ఆకాల వర్షం కారణంగా తడిసి ధాన్యంను ఎలాంటి కొర్రిలు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలనీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని వట్టిమల్ల, వట్టిమల్ల గొల్లపల్లి, గోవిందారవుపేట,కమ్మరిపేట తండా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ.. రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదు ర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేయాలన్నారు. మార్కెట్ యార్డుల్లో కొనుగోలు కేంద్రాలు వేగంగా ప్రారంభించి, తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ గోపు పర్శరాములు,సూర్య నాయక్, నాయకులు జగన్, దేవరాజు,ప్రవీణ్, రైతులు ఉన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

2కే రన్ ప్రారంభిస్తున్న ఎస్ఐ, నాయకులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలంలో సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి వేడుకలను శుక్రవారం అధికారులు, నాయకులు ఘనంగా నిర్వహించారు.ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో భాగంగా రుద్రంగి మండల కేంద్రంలో ఎస్ఐ శ్రీనివాస్ యువకులు, నాయకులతో కలిసి 2కే రన్‌నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివని అన్నారు. స్వాతంత్య్ర సమర యోధుడిగాఎనలేని సేవలు అందించి, దేశ సమైక్యతకు పాటుబడిన మహనీయుడు సర్దార్ వల్లాభాయ్ పటేల్ అని కొనియాడారు. వారిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగాతీసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు దేశ సమైక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## భారత ఉక్కు మహిళా ఇందిరా గాంధీ

ముత్తారంలో ఇందిరా గాంధీ వర్ధంతి

ముత్తారం, ప్రభాతవార్త:



భారత మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ ఉక్కు మహిళా కీర్తించబడ్డారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం అన్నారు. ముత్తారం మండలంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గరీబీ హటావో అనే నినాదంతో క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారిని ఉన్నత స్థితికి తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు చేశారని, దేశంలోని బ్యాంకులను జాతీయకరణ చేసేటువంటి కార్యక్రమాలు చేశారని, దేశంలో ఎమర్జెన్సీ జరిగిన సమయంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో సఫలీకృతమయ్యారని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, ముత్తారం మండల కోఆర్డినేటర్ అనుము ప్రశాంత్, లక్కారం యువజన గ్రామ శాఖ అధ్యక్షుడు గొడ్డేటి హరీష్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కిరణ్, రాజు, అనిల్, నాగరాజు తదితరులున్నారు.

## మండలంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం మండల కేంద్రంలో స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు ఎస్సీ ఎస్టీ మైనారటి శాఖ మాత్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ..బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో సుమంత్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

బుగ్గారం ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల ఎంపీడీవో గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన యం



సుమంత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సు భాష్ వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఓదెలలో 2కె రన్ ప్రారంభించిన సీఐ సుబ్బారెడ్డి

2కె రన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపిన ఎస్సై రమేష్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పోత్కపల్లి పోలీస్‌ల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ - 2కె రన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పోత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత దేశ ఏకీకరణకు నాంది పలికిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్‌ను ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలి ఆయన నాయకత్వంలో దేశంలోని 500 పైగా రాచరిక రాష్ట్రాలు భారత యూనియన్‌లో కలవడం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే ఘట్టం, అని అన్నారు అలాగే యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత విలువలు పెంపొందాలని సూచించారు 2కె రన్నింగ్, క్రీడా కార్యక్రమాలు శారీరక-మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. యువత గంజాయి, సైబర్ నేరాలు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలి సిఐ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శాంతి పావురం లను ఎగరవేసి 2కె రన్ అధిక సంఖ్యలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు మొదటి బహుమతి పుప్పాల అజయ్, తృతీయ బహుమతి మారేడుగొండ నవీన్, ద్వితీయ బహుమతి మారేడుగొండ నాగరాజు, కొన్సిలేషన్ బహుమతిగా గుగులోతు నిమ్మకు బహుమతులు అందజేశారు ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసి బోడ కుంట చిన్నస్వామి ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కె సతీష్ కాంగ్రెస్ నాయకులు అల్లం సతీష్ డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, దాత రాకేష్, మార్క సతీష్ తోపాటు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో యువకులు నాయకులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతంగా చేసినందుకుఎస్సై దికొండ రమేష్ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## భారత ఉక్కు మహిళా ఇందిరా గాంధీ

ముత్తారంలో ఇందిరా గాంధీ వర్ధంతి

ముత్తారం, ప్రభాతవార్త:



భారత మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ ఉక్కు మహిళా కీర్తించబడ్డారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం అన్నారు. ముత్తారం మండలంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గరీబీ హటావో అనే నినాదంతో క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారిని ఉన్నత స్థితికి తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు చేశారని, దేశంలోని బ్యాంకులను జాతీయకరణ చేసేటువంటి కార్యక్రమాలు చేశారని, దేశంలో ఎమర్జెన్సీ జరిగిన సమయంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో సఫలీకృతమయ్యారని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, ముత్తారం మండల కోఆర్డినేటర్ అనుము ప్రశాంత్, లక్కారం యువజన గ్రామ శాఖ అధ్యక్షుడు గొడ్డేటి హరీష్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కిరణ్, రాజు, అనిల్, నాగరాజు తదితరులున్నారు.

## డిసిసి అధ్యక్ష పదవి జువ్వాడి కే కేటాయించాలి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం



**.మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:** డిసిసి అధ్యక్ష పదవి జువ్వాడి నర్సింగరావుకు కేటాయించాలని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జట్టి లింగం ఆధ్వర్యంలో శుక్రవారం జువ్వాడి భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజక వర్గం ఇన్చార్జిగా జువ్వాడి నర్సింగరావు చేస్తున్న అభివృద్ధి పనులకు జిల్లా అధ్యక్ష పదవి నర్సింగ్ రావుకె ఇవ్వాలని కోరారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు తీసుకెళుతున్న నాయకులు నర్సింగ్ రావు అధికారం లేనప్పుడు కూడా నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై ముందుండి నియోజకవర్గ అభివృద్ధిపై పోరాడే వ్యక్తిగా ప్రజలకు గుర్తింపు పొందారని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్, ముఖీమ్, పన్నాల మాధవరెడ్డి, రాజగోపాల్, రాజా గౌడ్, షేక్ మొహమ్మద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు బట్టల పంపిణీ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామంలో ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని గ్రామంలో ఇటీవలే నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశం సైతం పూర్తి చేసుకొన్న లబ్ధిదారులైన దాతర్క వనిత షరీఫ్ దంపతులకు, ఎర్రపూర్ తండాలో మాలావత్ సునీత దంపతులకు వారి గృహంలో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు వారికి అభినందనలు తెలుపుతూ నూతన బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుద్దుల లింగన్న, యువ నాయకులు దేశెట్టి జీవన్, తేలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగించాలి

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



భారత దేశ తొలి మహిళా ప్రధాని భారత రత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళిలో అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ.... ప్రధానిగా ఉండి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరా గాంధీ సేవలను కొనియాడారు. ఇందిరా గాంది ఆలోచన విధానాలను ముందుకు తీసుకు వెళ్లాలని జెట్టి లింగం కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యాలయంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయుని సురేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, మైనార్టీ అధ్యక్షులు యం ఎ ముఖీమ్, జాకీర్, రాంప్రసాద్, రాజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీకి ఘన నివాళ్ళు

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :

భారతదేశ మహిళా తోలి ప్రధాని ఇందిరా గాంధీకి ఘన నివాళ్ళు మెట్ పల్లి పట్టణం లో శుక్రవారం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి



పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరా గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషర్మాన్ ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, సింగ్రాపు అశోక్, ఇప్పపెల్లి గణేష్, గోపిడి నరేష్, మొగిలి రాజేందర్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరమ్మ వర్ధంతి వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమంలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి మాట్లాడుతూ.. చాలా కఠినమైన నిర్ణయాతీసుకొని భారతదేశాన్ని ప్రపంచంలో ముందుగా నిలబెట్టిన ఘనత ఇందిరాగాంధీకి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, మట్ల సోమయ్య, మరి పెల్లి మల్లయ్య, ఈట్టేది నారాయణ రెడ్డి, మహిపాల్, వంజరి మల్లేష్, వద్దే నరసారెడ్డి, ఎనుగు రాజేశం, కనక మోహన్, బండారి రమేష్, రామ లక్ష్మణ్, రమేష్ గౌడ్, పాపయ్య, గడ్డం లక్పత్ రెడ్డి, సిరిపురం రవీందర్, పులేరి రాము, గాజుల రాజారెడ్డి, తోట భూమేశ్వర్, ఆలకుంట రాజు, సంధిలా లక్ష్మారెడ్డి, కంచె రాజు, మత్యారి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆసం సంజీవ్ అధ్యక్షతన శుక్రవారం ప్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ వరప్రసాద్ పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య అనేది చాలా కీలకమైనదని ఈ దశలో విద్యార్థులు ఒక పద్ధతి ప్రకారం చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. వేదిక మీద ఉన్న మీ అధ్యాపకులంతా ఉన్నత లక్ష్యాలతో చదివి ఈ స్థాయికి వచ్చిన వారేనని, మీరు కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. అంతకు ముందు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# మెట్‌పల్లి వార్త

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త :



మండలంలోని యామాపూర్, ఫకీర్ కొండాపూర్ గ్రామాలలో శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, గూడ శ్రీకాంత్, దూదిగాం గంగాధర్, కిషన్ సెల్ అధ్యక్షులు తిరుపతి, నాయకులు ఆనంద్, మహేష్, ఏపీఎం శంకర్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పశు సంరక్షణకు చర్యలు

### జిల్లా పశువైద్యాధికారి ప్రకాష్.

**మెట్ పల్లి, ప్రభాతవార్త:** పశు సంరక్షణకు పశు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ప్రకాష్



అన్నారు. మండలంలోని వేంపేట గ్రామంలోజాతీయ సేవా పథకంలో భాగంగా జిల్లా పశువైద్య , పశుసంవర్ధక శాఖ, పశువైద్య కళాశాల కోరుట్ల వారి అధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని, గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. ప్రకాష్, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి. శ్రీనివాస్ లు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఆవులు, గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు, అనారోగ్యం ఉన్న గేదెలు, గొర్రెలు, మేకల్లో పేడ పరిశీలన చేసి పశువులకు నట్టల నివారణ మందులు పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ ప్రకాష్, డా. శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. ఆవులు, గేదెలు, 4 నెలల పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, టీకాలు వేయడం ద్వారా పశువులకు వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందన్నారు. అలాగే ఉత్పాదకతలో కూడా మెరుగుదల కలుగుతుందని, ఈవిషయమై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమలో మెట్టుపల్లి మండల పశు వైద్యాధికారి డా. కె మనీషా పటేల్, ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. ఎం. స్రవంతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. గోపాల కృష్ణ, డా. పి విశాల్ కుమార్, డా. ఆర్. సురేష్, డా పి. మల్లేష్, డా. వి రవికాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య, రవి, గంగాధర్, ఆఫీస్ సబర్డినేట్ దిలీప్, చిరంజన్, మోహన్, గ్రామస్తులు, పాడిరైతులు శంకర్, శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు. తదనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవంలో భాగంగా వెటర్నరీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజల మధ్య ఐక్యత ముఖ్యం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త




ప్రజల మధ్య ఐక్యత ఉన్నన్ని రోజులు ఎలాంటి తగాదాలు ఏర్పడవని స్థానిక ఎస్ ఐ అశోక్ తెలిపారు. రన్ ఆఫ్ యూనిటీ లో భాగంగా జిల్లా ఎస్పీ మహేశ్ బాబా సాహెబ్ గీతే ఆదేశానుసారం శుక్రవారం 2కె రన్ నిర్వహించారు. ఉదయం 7.00 గంటలకు జెండా ఊపి ప్రారంభించారు. యూనిటీ ఆఫ్ ద పవర్ అంటే ఐకమత్యమే మహా బలం కలసి ఉంటే కలదు సుఖం అన్నారు. నేటి సమాజంలో అందరం కలిసి ఉంటే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. యువకుల్లో, గ్రామాల్లో ఉన్న ప్రజల్లో మార్పు తీసుకురావడం వల్ల ప్రతి ఒక్కరూ బాగుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ ఐ లక్పతి, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు, మాజీ సర్పంచ్ మామిడి సంజీవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మల్లేశం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను బిజెపి నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలోముందుగాపటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, మాజీ అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్, నాగసముద్రాల సంతోష్, జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ, మామిడి హరీష్, మండల నాయకులు పున్ని సంపత్, చిమ్మనగొట్టు శ్రీనివాస్, ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, లంకోజు చంద్రం, అమ్ముల అశోక్, సదువాల రవి, పినికాసి అనిల్, ముత్త అనిల్, కూనబోయిన పర్శరాములు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, అధికార ప్రతినిధి పసుల వెంకటి, డైరెక్టర్లు తాట్ల వీరేశం, మచ్చ రాజేశం, అల్లెపు రజినీకాంత్, ఐరెడ్డి సురేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి జమాల్, మండల నాయకులు వర్కోల్ మల్లయ్య, రవి, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

తడిసిన ముద్దయిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని జడ్పీ వైస్ చైర్మన్ వేణు శుక్రవారం డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న మొత్తం ధాన్యం తుఫాన్ దెబ్బకు తడిసి నీటి పాలయిందన్నారు. అంతే కాకుండా దెబ్బతిన్న వరి, పత్తి పంటలకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం అందించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. అష్ట కష్టాలు పడుతున్న రైతులను ఎమ్మెల్యే పరమర్శించక పోవడం బాధా కరమన్నారు. దాచారంలో భారీ వరద ప్రవాహానికి తెగిన బాణప్ప చెరువు కట్టకు వెంటనే మరమ్మతులు చేపట్టడంతో పాటు చెరువు తెగి వరద ప్రవాహానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు.

## ఘనంగా స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి

వీణవంక, ప్రభాత వార్త:




దేశ మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్, సీనియర్ నాయకుడు గంగాడి రాజిరెడ్డి, తిరుపతి, తిరుపతి రెడ్డి, గుంటి రవీందర్, బిక్షపతి, రమేష్ లు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.

## 2కె రన్ ను ప్రారంభించిన తహశీల్దార్

వీణవంక, ప్రభాత వార్త:

స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని జిల్లా సిపి ఆదేశానుసారం వీణవంక పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం వీణ వంక మండల కేంద్రం నుండి నర్సింగాపూర్ వరకు ఏర్పాటు చేసిన 2కె రన్ కు జమ్మికుంట రూరల్ సిఐ కె. లక్ష్మీ నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి ల పిలుపు మేరకు వీణవంక మండలంలోని నాయకులు, యువకులు, ఉద్యోగులు హాజరు కాగా మండల తహశీల్దార్ జోగినపల్లి అనుపమ రావు ప్రారంభించి రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రన్ విజయవంతం చేసిన నాయకులు, యువకులు, పోలీస్ సిబ్బంది, ఉద్యోగులకు సిఐ లక్ష్మి నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:




ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ నేతృత్వంలో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం కన్నూర్ గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికురాలు అని కొనియాడారు. ఆమె " గరీబ్ హఠావో " నినాదంతో పేదరిక నిర్మూలన ధ్యేయంగా పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజానాయకురాలు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఇందిరా గాంధీకి ఘన నివాళులు అర్పించారు. వారు ఆమె సేవలను, నాయకత్వాన్ని గుర్తు చేసుకుంటూ ఆమె ఆశయాలను కొనసాగిస్తామన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:



దేశ మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలతో ప్రజలకు, ముఖ్యంగా పేదలకు న్యాయం జరిగిందని అన్నారు. దేశానికి ఆమె చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## యోగా, బేస్‌బాల్‌లో మెరిసిన కమలాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు

-- రాష్ట్రస్థాయి పోటీలకు సమన్విత, వినీల్ కుమార్ ఎంపిక

కమలాపూర్, ప్రభాత వార్త:



వరంగల్ జిల్లా కేంద్రంలో 69 స్కూల్ గేమ్స్ ఫ్రెడిషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఓసిటి వరంగల్ వేదికగా జరిగిన క్రీడా పోటీలలో కమలాపూర్ టిజి మోడల్ స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలలో యోగాకు సంబంధించిన విభాగంలో నక్క సమన్విత అనే విద్యార్థి తన ప్రతిభను చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. అదే విధంగా బేస్‌బాల్ క్రీడలో తోకల వినీల్ కుమార్ అనే విద్యార్థి మంచి ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విజయం తర్వాత పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల బృందం రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, పిడి. రాజు ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, డాక్టర్ జి. అనిత మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా ఇదే విధమైన ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## కాట్రపల్లిలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పటేల్ విగ్రహానికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి పటేల్ చేసిన సేవలు గురించి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాముల కుమార్, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, నాయకులు మోడెపు వినయ్, ముప్పు మహేష్, నరెడ్ల చైతన్య, కేసిరెడ్డి విజేందర్ రెడ్డి, రావుల భాస్కర్ రెడ్డి, పున్నం చందర్, పెరుమాండ్ల దేవగౌడ, పెరుమాండ్ల కోటి, శ్యామ్, పైళ్ళ వెంకట్ రెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, శ్రీనివాస్, సంజీవ రెడ్డి, వెంకటేష్, తాళ్లపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్. ఎస్సై నాగరాజు

నూతనకల్... అక్టోబర్ 31 ప్రభాతవార్త.

.జాతీయ సమైక్యతకు పాటుపడిన మహోన్నత వ్యక్తి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఎస్సై నాగరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీసుల ఆధ్వర్యం లో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నీ ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత లో జాతీయ భావాలు, దేశ భక్తి నీ పెంపొందించేందుకు పోలీసు శాఖ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు.

# దేశ ఐక్యతకు మార్గదర్శకుడైన వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని స్మరించుకుందాం

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



దేశ ఐక్యతకు మార్గదర్శకుడైన వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని స్మరిం చుకుందాం అనీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో భారత దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భం గా శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రప టానికి ఎస్పి ,పోలీస్ అదికారులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ ని పురస్కరించుకుని ఎస్పీ అశోక్ కుమార్ ఆద్వర్యంలో రాష్ట్రియ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ ప్రతిజ్ఞలో భాగంగా మన దేశం యొక్క ఐక్యతను, సమగ్రతను మరియు భద్రత ను కాపాడటానికి నన్ను నేను అంకితం చేస్తున్నానని మరియు నా తోటి ప్రజల్లోకి ఈ సందేశాన్ని పంపియటానికి నా వంతు కృషి చేస్తున్నానని ప్రమాణం చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ శ్రీ




సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాకుండా, భారత సమగ్రతకు పునాదులు వేసిన మహానాయకుడు అని పటేల్ యొక్క దూరదృష్టి మరియు చర్యల ద్వారా దేశ ఐక్యత సాద్యమైందని ఈ ఐక్యత స్ఫూర్తి తో మన దేశం యొక్క అంతర్గత భద్రత ను కాపాడటానికి మన వంతు భాద్యతను నిర్వహించాలని అన్నారు. జాతి సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి లు వెంకటరమణ, వెంకటరమణ, రఘు చందర్, రాములు మరియు సి.ఐ లు ఎస్.ఐ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీ.ఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో వర్మి కంపోస్టు ఏర్పాటు

**ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్**

బీర్ పూర్ ప్రభాత వార్త






జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో పి.ఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఆధ్వ ర్యంలో శుక్రవారం రోజు వర్మి కంపోస్టును ఏర్పాటు చేశారు. తుంగూరు గ్రామానికి చెందిన ఉత్తమ రైతు రాష్ట్ర అవార్డు గ్రహీత మిట్టపల్లి రాములు ని సంప్రదించి సలహాలు స్వీకరించి వారి సహకారంతో వివిధ రకాల మొక్కలు తెల్ల ఈశ్వర్ (పాములు రాకుండా మొక్క) ,రణపాల, ఇన్సులిన్ , డైమండ్ (బ్రహ్మ )మొక్కలను పాఠశాలకు అందచేశారు,మొక్కలను ఫ్లవర్స్ గార్డెన్ లో నాటడం తో పాటు రాములు సహకారం ద్వారా వర్మి కంపోస్ట్ బెడ్ ను ఏర్పాటు చేయడం రిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులు అయినా వర్మి కంపోస్టును( ఎర్త్ వార్మ్స్ ) కిచెన్ గార్డెన్ లో వేయడం ద్వారా వీటి ద్వారా వచ్చిన వివిధ రకాల కూరగాయలు మధ్యాహ్న భోజనంలో ఇవ్వడం ద్వారా విద్యార్థులు చురుకుగా ఆరోగ్యంగా ఉంటున్నారని, ప్రకృతి, పర్యావరణం గురించి ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత గూర్చి వర్మి కంపోస్ట్ గూర్చి, మొక్కల ఉపయోగాలు గూర్చి,మిట్టపల్లి రములు మరియు ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ విద్యార్థులకు అవగాహన చేశారు. అనంతరం మిట్టపల్లి రాములు కి పర్యావరణ పరిరక్షణలో భాగంగా జనుప బ్యాగు, మేమెంటోను బహుమతిగా ఇచ్చి ఘనంగా సన్మానం చేసినట్టు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మిట్టపల్లి రాములు , ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి ,భోగ నాగరాణి ,బాణావతు స్వరూప ,బి.లలిత , బి.మోనిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పొలాస వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో విత్తన కార్యక్రమం

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండలం కేంద్రం లొ పొలాస వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తన కార్యక్రమం లో భాగంగా వరి జాతి జె జి ఎల్ 24423) పై ఫీల్డ్ డే కార్యక్రమం శుక్రవారం రైతు తిరుపతి రెడ్డి పొలంలో నిర్వహించారు.అనంతరం పరిశోధన స్థానం శాస్త్ర వేత్తలు మాట్లాడుతూ పంట ప్రస్తుతం జీవరసాయన పరిపక్వ దశలో ఉందన్నారు పంట కాలంలో ఎదురైన రోగములు పురుగుల ఉనికి, అలాగే అంచనా దిగుబడి గురించి రైతు అభిప్రాయాలు నమోదు చేయబడినట్లు వారు తెలిపారుఈ కార్యక్రమంలో పొలాస వ్యవసాయం పరిశోధన శాస్త్రవేత్తలు డా. పి. స్పందన భట్, డా. మాధుకర్, డా. ఎన్. సాయినాథ్, శ్రీ కె. రామకృష్ణ, సారంగాపూర్ ఏఈవో వేముల వెంకటేశ్ గ్రామానికి చెందిన 12మంది రైతులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**ధాన్యం తేమ శాతం పరిశీలించిన జాయింట్ కలెక్టర్కలెక్టర్ బి.ఎస్. లత**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రం లోని సెర్ప్ (ఐకేపీ) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.ఎస్. లత శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు కొనుగోలు కేంద్రం నిర్వా హకులతో సమా వేశమై ఇప్పటివరకు వచ్చిన రైతుల సంఖ్య, కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం, తేమ శాతం వంటి అంశాలను వివరంగా అడిగి తెలుసు కున్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు, నిల్వ సదుపాయాలు, ఆరబెట్టే ఏర్పాట్లు వంటి అంశాలను పరిశీలించి రైతులకు సకాలంలో చెల్లింపులు జరగాలని, ధాన్యం తేమ శాతం నియమిత స్థాయిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ఫుడ్ ఇన్స్పెక్టర్ నర్సిం హస్వామి, డీటీసీఎస్ కట్ట విష్ణు, ఆర్ఐ రాజారాం, ఏపీఎం మల్లేశం, సీసీ శ్రీనివాస్, విఓఎ అన్నపూర్ణ, కొనుగోలు కేంద్ర కమిటీ సభ్యులు, రైతులు, గ్రామ పాలనా అధికారులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు పునఃప్రారంభం

**కొత్తూరి మహేష్ చొరవతో నిధులు మంజూరు**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు మళ్లీ ఊపందుకున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అప్పటి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో రూ.13 లక్షల 80 వేల వ్యయంతో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, రెండు అంతస్తుల వరకు స్లాబ్ పనులు పూర్తి చేయగా అనంతరం ప్రభుత్వం మారడంతో ఆ పనులు నిలిచిపోయాయి. ఈ భవన నిర్మాణం పూర్తిచేయాలన్న సంకల్పంతో కొడిమ్యాల గ్రామానికి చెందిన చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ భవనం నిర్మాణంలో నిలిచిపోయిన పనుల విషయాన్ని ప్రస్తుత చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి జిల్లా కలెక్టర్ ద్వారా రూ.9 లక్షల 95 వేల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఈ నిధులతో అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు శుక్రవారం రోజున పునఃప్రారంభమయ్యాయి. పనులను చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి, కేడీసీబీ మాజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ప్రసాద్, మాజీ ఎంపిటిసి 3 లక్ష్మణ్, పార్టీ నాయకులు రవి, స్వామి, నర్సయ్య, రాజేందర్,చంద్రమోహన్ రెడ్డి, స్వామి, రమేశ్ లు సంఘ సభ్యులతో కలిసి ప్రారంభించారు. నిర్మాణం పూర్తయిన తర్వాత ఈ భవనం స్థానిక దళిత సంఘాల కార్యకలాపాలకు, సామాజిక కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలవనుందని సంఘ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మండలంలో ఘనంగా ఏక్తా దివాస్ వేడుకలు

**◆ఐక్యతకు ప్రతీకగా 3కే రన్ ◆ఎస్. ఐ సబ్బని రాజు**

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మండల పోలీస్ సిబ్బంది మరియు ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో ఏక్తా దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏక్తా దివస్ పురస్కరించుకొని ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో 3కే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీర్పూర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి తుంగూరు బస్టాండ్ వరకు 3 కే కొనసాగింది.ఈ సందర్భంగా ఏస్.ఐ రాజు మాట్లాడుతూ !! శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాకుండా, భారత సమగ్రతకు పునాదులు వేసిన మహానాయకుడు అని పటేల్ యొక్క దూరదృష్టి మరియు చర్యల ద్వారా దేశ ఐక్యత సాద్యమైందని ఈ ఐక్యత స్ఫూర్తి తో మన దేశం యొక్క అంతర్గత భద్రత ను కాపాడటానికి మన వంతు భాద్యతను నిర్వహించాలని అన్నారు. జాతి సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఐ నాయకత్వం వహించగా పోలీస్ సిబ్బంది విద్యార్థులు యువత మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అధునీకరించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్

◆ఏసిపి కార్యాలయంకు,రైటర్ కు ప్రత్యేక గది కేటాయింపు

◆లాంఛనంగా ప్రారంభించిన సిపి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనంలో నూతనంగా తీర్చిదిద్దిన ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, ఏసీపీ రైటర్ గదులను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం అధికారికంగా ప్రారంభించారు. కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ఏసీపీ కార్యాలయాన్ని అధునీకరించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనంలోకి మార్చారు.ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, ఏసీపీ రైటర్ కార్యాలయాల కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చేసి ఆధునీకరించారు .సీపీ గౌష్ ఆలం ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, లాంఛనంగా నూతన కార్యాలయాలను ప్రారంభించారు.అనంతరం సీపీ మాట్లాడుతూ నూతన కార్యాలయ భవనం ద్వారా ట్రాఫిక్ పోలీసు అధికారులకు మెరుగైన పని వాతావరణం లభిస్తుందని, తద్వారా వారు ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ట్రాఫిక్ పోలీసులు రోడ్డు నియమాలను అమలు చేయడంలో, అత్యవసర పరిస్థితుల్లో, రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ట్రాఫిక్ పోలీసుల సేవలు విజిబుల్ పోలీసింగ్‌లో అత్యంత ముఖ్యమైనవని సీపీ ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, వేణుగోపాల్, శ్రీనివాస్ జి లతో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ఖరీముల్లా ఖాన్, రమేష్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టూ టౌన్ పోలీసు స్టేషన్ భవనాన్ని పరిశీలించిన సీపీ

◆పాత సిసిఎస్ భవనం వినియోగించుకునేలా సూచన

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



కరీంనగర్ నగర పోలీసు కమీషనర్ గౌష్ ఆలం శుక్రవారం టూ టౌన్ పోలీసు స్టేషన్ భవనాన్ని ఆకస్మికంగా సం దర్శించారు. ఇటీవల స్టేషన్ భవనంపై అంతస్తులో ఉన్న సీసీ ఎస్ పోలీసు స్టేషన్ ను నూతన భవనంలోకి తరలించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, సీపీ గౌష్ ఆలం ఖాళీగా ఉన్న ఆ భవనాన్ని పరిశీలించారు. టూ టౌన్ పోలీసు స్టేషన్ అవసరాలకు తగినట్లుగా, ఖాళీ ఏర్పడిన ఆ స్థలాన్ని నూతనంగా, ఆధునికంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ మార్పుల ద్వారా స్టేషన్ లో పనిచేసే సిబ్బందికి మెరుగైన పని వాతావరణం కల్పించడంతో పాటు, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడానికి వీలవుతుందని ఆయన పేర్కొన్నారు. సీపీ వెంట టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి ఉన్నారు.

## కాంగ్రెస్ నేత శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,కాంగ్రెస్ నేత రేమిడి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మానకొండూర్ పల్లె స్టేజ్ వద్ద జరిగిన జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కోసి రేమిడి శ్రీనివాస్ రెడ్డికి తినిపించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, కొండ్ర సురేష్, కనకం కుమార్, ఓదెలు, వరహాల చారి, ఎండి ఇర్ఫాన్, సహదేవ్ వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

◆రైతులు ఆందోళన చెందవద్దు

◆మానకొండూరు మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్

మానకొండూర్, ప్రభాతవార్త :



అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, మండల రైతులు ఆందోళన చెందవద్దని మానకొండూర్ మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్ అన్నారు. శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో కురిసిన అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని మార్కెట్ చైర్మన్ ఓదెలు యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా రైతులు ఆరుగాలం పాటు కష్టపడి పండించిన పంట అకాల వర్షంతో చాలా నష్టం చేకూరిందని రైతుల పరిస్థితి దయానింగా మారిందన్నారు. మండలంలో అకాల వర్షంతో జరిగిన నష్టం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని మార్కెట్ చైర్మన్ ఓదెలు అన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఐక్యతా యాత్ర

సర్దార్ వల్ల బాయ్ పటేల్ 150వ జయంతి

చిగురుమామిడి, ప్రభాత వార్త:



సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా చిగురుమామిడి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఐక్యతా యాత్ర కార్యక్రమం శుక్రవారం రోజున ఘనంగానిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని విస్ డం హై స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 350 మంది విద్యార్థులు ఐక్యత, జాతీయ ఏకతా అనే సందేశాలతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు చిగురుమామిడి ఎస్సై ఆర్ సాయికృష్ణ తెలిపారు. జాతీయ భద్రత, చట్టసూక్షణ, ప్రజా అవగాహన ఐక్యత అనే విలువలను ప్రతిబింబించే ఈ కార్యక్రమం స్థానిక ప్రజలలో విశేష స్పందనను రేకెత్తించింది. ఇందులో స్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

## పదవీ విరమణ పోలీస్ అధికారికి ఘనంగా సన్మానం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఏఎస్సైగా సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి శుక్రవారం టాస్కోర్స్ విభాగం నుండి పదవీ విరమణ పొందిన ఏఎస్సై టి . శంకర్ సింగ్ ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.అనంతరం సిపి స్వయంగా పదవీ విరమణ పొందిన ఏఎస్సై శంకర్ సింగ్ కి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు భీం రావు రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడాల సురేందర్ , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలంలోని రేకొండ,బొమ్మనపల్లి గ్రామాలలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి రైతులను ఓదార్చడం జరిగిందని, భారీ వర్షాల కారణంగా పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పంట నష్టమే కాకుండా చాల వరకు పొలాలలో వరద తీవ్రతకు పొలాలు కోతకు గురై ఇసుక మేటలు ఏర్పడ్డాయని కావునా ప్రభుత్వం వెంటనే రైతులకు ఒక్కో ఎకరాకు 30 వేల నష్ట పరిహారం చెల్లించాలనీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ కోరారు. వీరు మాట్లాడుతూ రేకొండ గ్రామానికీ చెందిన పాడి రైతు ఏరుకొండ రమేష్ కు చెందిన మూడు పాడి గేదెలు వరదలో కొట్టుకపోయి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. రమేష్ కుటుంబం పూర్తిగా పాల మీద ఆధారపడి జీవిస్తున్నారని వారికి ప్రభుత్వం వెంటనే 3 లక్షల నష్టపరిహారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బుధర్థి మహేందర్ కంది శంకర్ పడాల శ్రీనివాస్ ఇరుకొండా తిరుపతి కరపూడి వెంకటేష్ గోపాగోని శ్రీనివాస్ పోలోజు వెంకటస్వామి అప్పల శ్రీనివాస్ పీరాల రవిందర్ మచమల్ల బుజ్జన్న నిమ్మ రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వంలో రైతులను ఆదుకుంటాం..

**హుస్నాబాద్, హుజురాబాద్ ప్రాంతాలలో ఎరియల్ సర్వే..**

**ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందజేసాం..**

**కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్**





**జమ్మికుంటప్రుహుజురాబాద్,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన మొంథా తుఫాన్ వల్ల నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకుంటామని, ఇప్పటికే ప్రభుత్వానికి ప్రాథమిక అంచనా పంపించామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కమలాపూర్ మండలం లోని అంబాల, కమలాపూర్, బత్తివానిపల్లి, కమలాపూర్, ఉప్పల్, దేశరాజ్‌పల్లి, కన్నూర్, హుజురా బాద్ మండలంలోని జూపాక, కనుకుల గిద్దె, రాంపూర్, చెల్పూర్ వాగు పరివాహాక ప్రాంతాలను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టించిన రైతు కన్నీరు పెట్టించే ఈ సంఘటన చాలా బాధకరమని, ఇప్పటికే ఐకెపి కేంద్రాలలో కొనుగోలు ప్రారం భించామని, ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్దిగా ఉందని ఆయన అన్నారు. వరంగల్ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి హుజురాబాద్, హుస్నాబాద్ నియోజక వర్గల వ్యాప్తంగా నష్టపోయిన ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించాలని కోరామని, పూర్తిస్థాయి నివేదిక అదారంగా మొంథా తుపాన్ నష్టంపై ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందజేస్తామని ప్రణవ్ అన్నారు. పంటనష్టపోయిన రైతులు తమ పంట పొలాలను చూస్తు కన్నీంటి పర్యాంతకాగా, వారిని అద్యైర్యపడవద్దని వారికి భరోసా కల్పిం చారు. తుఫాన్ నష్టంపై అంచనా వేసి యుద్ద ప్రాతిపదికన తెగిన కల్వర్టులు, రోడ్లను మరమ్మ త్తులు చేపట్టాలని ఆయన అధికారులను కోరారు. మిల్లర్లు సకాలంలో వడ్లు కొనుగోలు చేపట్టాలని అధికారులతో ఫోన్‌లో రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను కోరారు.

### పేదింటి కల కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నేరవేరింది.. ప్రణవ్

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయాంలో పేదింటి సొంతింటి కల నేరవేరుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి వెళ్లిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వని గత ప్రభుత్వం ఇళ్ల విషయంలో మాట్లాడడం హస్యాస్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లలోనే నియోజక వర్గానికి 3500 ఇళ్ల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగ్యారెంటీల హామీ మేరకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు సౌకర్యం, సన్న బియ్యం, రేషన్ కార్డులు ప్రజలకు అందిం చామని, ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నా యన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంద జేస్తామని ప్రణవ్ తెలిపఅరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, పర్శురాం రావు, తోట స్వప్న, పొనగంటి సారంగం, దిడ్డి రామోహన్, పూదరి రేణుక శివకుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రైతాంగానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి : ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి




**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాల పరిధిలో రైతాంగానికి జరిగిన అపారనష్టానికి తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని హుజురా బాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. ప్రభుత్వం హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో నష్టపోయిన పంటలు, వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి నష్టపోయిన రైతులను గ్రామాగ్రామాన గుంట భూమిలో పంట నష్టపోకుండా చిత్తశుద్దితో సర్వే చేసి రైతులను ఆదుకోవాలని కౌశిక్‌రెడ్డి కోరారు. నియోజకవర్గంలో మొంథా తుఫాన్‌తో రైతులకు భారీ నష్టం వాటిల్లిందన్నారు. అదే విధంగా వ్యవసాయ మార్కెట్‌లలో, ఐకెపి కేంద్రాలలో సహాకార సంఘాల కేంద్రాలలో వరిధాన్యం తడిసి నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి వారికి పరిహారం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ పక్షాన రైతు ఉద్యమాలను ఉదృతం చేస్తామని కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. ఈ మొంథా తుఫాన్ ఊహించలేనిదని రైతులకు జరిగిన నష్టం అపారమైందని కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. తడిసిన దాన్యాన్ని, నేలరాలిపోయిన పంట పొలాలను వరదల్లో కొట్టుకుపోయిన రైతుల ధాన్యాన్ని చూసేవారికి గుండెలు తరుక్కు పోయాయని ఆయన అన్నారు. ఈ తుఫాన్ వల్ల రైతులు పడ్డ బాధలు వర్ణాతితమని, రైతాంగాన్ని మానవత దృక్పథంతో ఆదుకోవాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. ఆరుగాలం కష్టించి, కోతలకు సిద్దమైన పంటపొలాలు నీటి పాలు కావడం తీవ్ర మనో వేదనకు గురిచేసిందన్నారు. నిన్న, మొన్నటిదాక రైతులు యూరియా, విత్తనాలు దొరకక రైతు భరోసా సొమ్ము ఆలస్యమై రైతులు అనేక ఇబ్బందులకు గుర్రైయ్యారని ఎమ్మెల్యే గుర్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిజంగా రైతులపై చిత్తశుద్ది ఉంటే, వారిపై ప్రేమ ఉంటే పంటలు నష్టపోయిన రైతాంగానికి వారం రోజులుగా నష్టపరిహారం బ్యాంకులోని వారి అకౌంట్లలోకి జమ చేయాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు తాను అండగా ఉంటానని, నష్టపరిహారం కోసం ప్రభుత్వంపై పొరాటం చేయడానికి తాను సిద్దంగా రైతుల వెంట ఉంటానని కౌశిక్‌రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు.

# హుజూరాబాద్ వార్త

# హుజూరాబాద్‌లో ఘనంగా రాష్ట్రీయ ఏక్తదివాస్ దినోత్సవం..


**ప్రతి పౌరుడు ఒక సర్దార్ కావాలి.. ఎసిపి మాధవి**




**జమ్మికుంటప్రుహుజురాబాద్, ప్రభాతవార్త:** భారతదేశ ఉక్కుమనిషిగా పిలవబడే సర్దార్ వలబబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దినోత్సం) హుజురాబాద్ ఎసిపి వి మాధవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో కుల, మత, వర్గ, లింగ విభేదాలు లేకుండా ప్రజలంత ఐకమత్యంతో మసులుకుంటూ, జాతీయ సమైక్యతలో భాగస్వాములు కావాలని ఎసిపి మాధవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాతీయ సమైక్యత ర్యాలీని ఎసిపి మాధవి, ఆర్డివో రమేష్‌బాబులు జెండా ఊపి స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రాంరభించారు. ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా, సూపర్ బజార్ రోడ్, వరంగల్ రోడ్, పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఉత్సహాంగా ఊరేగింపు సాగింది. ఈ ర్యాలీలో స్థానిక పోలీస్ అధికారులు సిఐలు కర్ణాకర్, పులి వెంకట్‌లు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రజాసంఘాల నాయకులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొనగా, ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఎసిపి మాధవి మాట్లాడుతూ ఆనాడు భారతదేశాన్ని 564 సంస్థానాలుగా విడిపోయి ఉన్న దేశాన్ని ఒక్కటిగా చేసి, ఏకదాటిపై నడిపించిన మహానీయుడు, ఉక్కుమనిషి సర్దార్ వల్లబబాయ్ పటేల్ అని ఎసిపి కొనియాడారు. ఆయన జయంతిని పురస్క రించుకుని ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడంలో సర్దార్ వల్లబాయ్ పటేల్ పాత్ర ఉన్నతమైందని ఎసిపి కొనియాడారు. ఆయన సంకల్ప బలాన్ని ప్రతి ఒక్క పౌరుడు స్ఫూర్తిగా తీసుకుని దేశ సమైక్యతకు, సమగ్రతకు మరింత కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేసారు. అంతర్గత భద్రత విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా వ్యవహరించి, జాతీయ ఐక్యతలో భాగం కావాలని ఎసిపి మాధవి ఆశేశంగా తరలివచ్చిన ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ జాతీయ సమైక్యత ఉత్సవంలో ఆర్డివో రమేష్‌బాబు, పట్టణ సిఐ కార్ణకర్, మున్సిపల్ కమీషనర్ కెంసారపు సమ్మయ్య, తహసిల్దార్ కనకయ్య, సివిల్ ఆసుపత్రి సూపరిండెంట్ నారయణరెడ్డి, ఎంఈవో శ్రీనివాస్, ఎస్సై యూనస్ అలీ, ప్రభుత్వ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ డివిజన్‌లో ఘనంగా ఇందిరాగాంధీ వర్దంతి వేడుకలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో శుక్రవారం దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్దంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రాలలో ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ ఇందిరాగాంధీ భారతదేశంతో పాటు ప్రపంచదేశాలు కొనియాడబడిన మహిళ ఉక్కుమనిషి అని, ఆమె భారత ప్రధానిగా మన దేశానికి చేసిన సేవలు అంత ఇంత కాదన్నారు. గరిబీ హాఠావో.. అన్న నినాదంతో 20 సూత్రాల కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టి హరితవిప్లవాన్ని తీసుకువచ్చి భారతదేశాన్ని పచ్చని సస్యశామలంగా తీర్చిదిద్దిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందన్నారు. ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి భారతదేశ ప్రగతికి బాటలు వేసారని పెద్ది కుమార్ కొనియాడారు. ప్రధానంగా ఇందిరాగాంధీ హాయాంలో రాజభరణాల రద్దు, గరిబి హాఠావో 20సూత్రాల కార్యక్రమం, హరితవిప్లవం, బంగ్లాదేశ్ విమోచన, 1971లో పాకిస్తాన్‌తో యుద్దంలో భారత్ గెలుపు లాంటి అనేక విజయాలు సాధించిన మహిళ ఇందిరాగాంధీ అన్నారు. ఇందిరాగాంధీ భారతదేశపు మొట్టమొదటి ఏకైక మహిళ ప్రధాని అని, 1966-1977వరకు వరకు మూడు సార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విషయం పెద్దికుమార్ గుర్తు చేసారు. 1980లో ప్రధానమంత్రిగా మనదేశానికి ఆమె చేసిన సేవలు అందించిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. ఇందిరాగాంధీ జీవితం నేటి యువతరానికి, నేటి రాజకీయ నేతలకు స్ఫూర్తి దాయకమన్నారు. ఆ మహానాయకురాలి ఆదర్శంతో నేటితరం ఆమె ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పెద్ది కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట సీతరామచంద్ర దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూడెపు సారంగపాణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కనుమల్ల సంపత్, ప్రవీణ్, రామకృష్ణ, శివకుమార్, పరమేశ్వర్, కిరణ్, మల్లేష్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాజేందర్‌లతో పాటు వందలాది మంది కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# దేశంలో కార్మిక వర్గ హక్కుల సాధనలో ఎఐటియుసిది ఎనలేని కృషి

### ఘనంగా ఎఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



దేశంలో కార్మిక వర్గ హక్కుల సాధనలో ఎఐటియుసిది ఎనలేని కృషి ఉందని, కార్మికుల ఎజెండానే ఎఐటియుసి జండా అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ గౌస్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం వారు మాట్లాడారు. నేడు సింగరేణిలో కార్మిక వర్గం అనుభవిస్తున్న ప్రతి హక్కు ఎఐటియుసి చేసిన పోరాటాలేనని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థల ను కాపాడుకోవాలని, పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడం కోసం మరిన్ని పోరాటాలు ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు గోసిక మోహన్, తాళ్ళపల్లి మల్లయ్య, నాయకులు నాయిని శంకర్, లెనిన్, నవీన్, పొన్నం రంజిత్, తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులున్నారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో గోదావరి ఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలోని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద 41వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశ మాజీ ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నో గొప్ప పనులకు శ్రీకారం చుట్టారని, దేశంలో నిరుపేదలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో 'గరీబీ హటావో అనే నినాదంతో క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారిని ఉన్నత స్థితికి తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు చేశారని, దేశంలోని బ్యాంకులను జాతీయకరణ చేసేటువంటి కార్యక్రమాలు చేశారని, దేశంలో ఎమర్జెన్సీ జరిగిన సమయంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో సఫలీకృతమై ఐరన్ లేడీ ఆఫ్ ఇండియాగా కీర్తింపబడ్డ మొట్టమొదటి మహిళా ప్రధానిగా చరిత్ర పుటల్లో నిలిచారన్నారు. వారి ఆశయాలను కొనసాగించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, ఎండి.ముస్తఫా, తిప్పారపు శ్రీనివాస్, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు, కళ్యాణి సింహాచలం, ధూళికట్ట సతీష్, సన్నీ భాయ్, శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణ్, గుర్రం గోపి, అల్లి శంకర్, చెరుకు శంకర్, హఫీజ్, కుమార్, అడప కృష్ణ, వెంకటేష్, రాంకీ తదితరులున్నారు.

# జిఎం కార్యాలయంలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త:



భారత తొలి ఉప ప్రధాని, సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయ ఉద్యోగులతో ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలు పంచుకోవడమే కాకుండా స్వాతంత్ర్యానంతరం దేశంలోని వందలాది సంస్థానాల నుండి ఉద్భవించిన ప్రతిఘటనను తనదైన శైలిలో పరిష్కరించి దేశాన్ని ఒకే తాటి పైకి తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేసి, దేశాన్ని ఒకే జాతిగా నిలబెట్టిన ఘనత సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్‌దని తెలిపారు. స్వాతంత్రోద్యమ సంఘటనలను, స్వాతంత్రానంతరం పెల్లుబుకిన దేశ విభజనా శక్తులను, రేగిన అల్లర్లను, సద్దుమణిగించి, దేశంలో విలీనం చేసి అఖండ భారతాన్ని నిలబెట్టడానికి సర్దార్ పటేల్ చేసిన కృషిని వివరించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ఈ దేశ పురోగాభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం చంద్రశేఖర్, ఎజిఎం ఐఈ ఆంజనేయులు, ఎఐటియుసి ప్రతినిధి రాజు, అధికారులు ధనలక్ష్మి ్మ బాయి, బీమా, లక్ష్మి ్మరాజు, సాంబశివరావు, సీనియర్ పిఓలు శ్రావణ్ కుమార్, హన్మంత రావు, ఫిరోజ్ ఖాన్, శ్రీధర్ తదితరులున్నారు.

# ఎంతో మంది త్యాగాల ఫలితం ఎర్ర జెండా ఎఐటియుసి యూనియన్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

ఎంతో మంది త్యాగాల ఫలితం ఎర్ర జెండా ఎఐటియుసి యూనియన్ అని యూనియన్ ఆర్జీ 2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్ అన్నారు. ఎఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వకీలుపల్లి గనిలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సీనియర్ కార్మికుడు బుచ్చన్నతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఎఐటియుసి ఎల్లప్పుడూ కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి మహేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొట్ల సంపత్, బొంత రాజు, ఎర్రోళ్ల విజయ్, అజయ్ రెడ్డి, మోహన్, శ్రీశైలం, అభినవ్, వెంకటేష్ గౌడ్, అరవింద్, కావేరి రాకేష్, మనోహర్, మాధవ్ గౌడ్, శ్యాం, అనిల్, శ్రీనివాస్, భరత్, నాగరాజు, రాజేష్, సాయి, రమేష్, కారం రాకేష్, సంగే రాజ్‌కుమార్, గణేష్, దేవదానం, మహేష్, కుమారస్వామి, సోమేష్, రాకేష్ ,లక్ష్మణ్, రవికుమార్ తదితరులున్నారు.



# డ్రైనేజీ నిర్మాణ లోపం

### మూడు రోజులకే కూలిన వైనం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం బాలరాజు పల్లి లో హనుమాన్ దేవాలయం నుండి గ్రామపంచాయతీ ముందు వరకు ఐదు లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ నాసిరకంగా పనులు చేపట్టడంతో మూడు రోజులకే కూలిపోయింది. ప్రజాధనం దుర్వినియోగంతో తీవ్రంగా నష్టం కలుగుతుందని గ్రామస్తులు తెలియజేశారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి నూతన డ్రైనేజీ నిర్మా ణాన్ని నాణ్యతతో నిర్మించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# పెద్దపల్లి వార్త

## జూలపల్లి పోలీసు వారి ఆధ్వర్యంలో 2కే రన్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అతను భారతదేశం అంతా ఒకటిగా ఉండాలని నినాదంతో అతను చేసిన మహనీయమైన సేవలను గుర్తు చేసుకుంటూ కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఆదేశాల మేరకు జూలపల్లి పోలీసు వారు జూలపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బందితో సహా మండలానికి చెందిన యువత, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలపల్లి ఎస్ఐ సిహెచ్. సనత్ కుమార్ పరుగు పందెంలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత ఎప్పుడూ చెడు మార్గం వైపుకు, అసాంఘిక కార్యకలాపాల వైపుకు వెళ్లకుండా ఇలాంటి మంచి కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించడం జరిగింది.

## ఘనంగా సర్దార్ వల్లాబాయ్ పటేల్ జయంతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిటి, డైవర్సిటీ గురించి వివరించారు. ఉపాధ్యాయురాలు శారద, ఆమని, శ్రీవిద్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భిన్నత్వంలో ఏకత్వంలా ఉండాలని, ఐక్యతతో ప్రతి పని సాధ్యమవుతుందని, సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్ రవీందర్, ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## పిజి కళాశాలలో ఏక్తా దివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని పిజి కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఏక్తా దివాస్‌ని నిర్వహిం చారు. కళాశాల ప్రిన్సిపల్, జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఇనుగాల మనోహర్ హాజరై ఏక్తా దివాస్ ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా భారత దేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క సేవలను కొనియాడారు. సర్దార్ పటేల్ దేశంలోని వివిధ సంస్థానాలను ఏకతాటిపై తీసుకువచ్చి స్వాతంత్ర భారత దేశంలో విలీనం చేయడం జరిగిందని ప్రిన్సిపల్ విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం విద్యార్థులచే ఏకతా దివస్ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మనోహర్, అధ్యాపకులు డాక్టర్ రవి, డాక్టర్ సుధా, డాక్టర్ అంబిక, డాక్టర్ రఘుపతి, అనిల్ కుమార్, రమ్యశ్రీ, రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై.ప్రసాద్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను వేధిస్తే చర్యలు కఠినంగా ఉంటాయి

### తప్పు చేస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టం

### విద్యార్థులను వేధించిన ఘటన లో పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర,ప్రభాత వార్త :** ఆడపిల్లను వేధిస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హెచ్చరించారు. మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వేధించిన ఘటన లో శుక్రవారం రోజున పాఠశాల సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు పాఠశాలలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల లో ఉన్న సమస్యల గురించి తనకు సమాచారం ఇవ్వాలని పెద్దన్నల అండగా ఉండి సమస్యలు పరిష్కరిస్తానని భరోసా కల్పించారు పాఠశాలలో విద్యార్థులను వేది ్చిన ఘటనలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్. హైదరాబాద్, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నిమిషాల్లోనే నిందితుడి పై విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన హెచ్ఎం ను సస్పెండ్ చేయించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు



నిత్యం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు విద్యార్థులపై ఇలాంటి సంఘటనలు పునర వృతం అయితే బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిశాల తిరుమలరావు, మార్కెట్ సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, తహసిల్దార్ అంబాటి రజిత, ఎంపీడీవో డి రామ్, ఎం ఈ ఓ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, పడాల రాజన్న, సాగి అజయ్ రావు, బూర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, రోమాల రమేష్, పడితే పెల్లి కిషన్, శ్రీనివాస్ రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

## వరి ధాన్యం కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బి, ఎస్, లత సందర్శించారు, ఈ సందర్భంగా యార్డులో రైతులు తరలించిన ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులతో మాట్లాడారు, ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ధాన్యం తడిచిపోకుండా ఎప్పటికప్పుడు టార్పాలిన్ కవర్లను కప్పుకొని జాగ్రత్తలు వహించాలన్నారు, తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టు కోవాలని, అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల రైతులు అధైర్య పడవద్దని, దీనిపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా రైతులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు, అడిషనల్ కలెక్టర్ వెంట మల్యాల తహసిల్దార్ వసంత, గిర్ధవార్ తిరుపతి, ఏఎంసీ కార్యదర్శి వరలక్ష్మి, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు పాల్గొన్నారు

## నేడు తాటిపల్లి ,లంబాడి పల్లి లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం కొండగట్టు 33 కెవి విద్యుత్తు ఫీడర్ పరిధిలో సరఫరాకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను శనివారం తొలగించడం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున, తాటిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని తాటిపల్లి, లంబాడి పెల్లి గ్రామాల పరిధిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, దీనివలన గృహ వినియోగదారులతో పాటు వ్యవసాయబావులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతున్నందున వినియోగదా రులు సహకరించాలని మల్యాల విద్యుత్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఆర్, మహేందర్ కోరారు,

## ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకం చేసిన మహనీయుడు వల్లభాయ్ పటేల్

ఎస్సై నరేష్ రెడ్డి




**చొప్పదండి ప్రభాతవార్త,** ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకం చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఎస్సై నరేష్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని కస్తూరిబా పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఐక్యత దినోత్సవం లో ఆయన పాల్గొని మాట్లాడారు భారత ప్రభుత్వం 2014 అక్టోబర్ 24న ఆయన జయంతి సందర్భంగా ఐక్యత దినోత్సవం నిర్వహించుకోవాలని పిలుపుతో దేశవ్యాప్తంగా ఐక్యత దినోత్సవాలను నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ బ్రిటిష్ ఆగడాలకు చెక్ పెట్టారని అన్నారు అనంతరం సైబర్ నేరాలపై మత్తు పదార్థాలపై విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు మత్తు పదార్థాలను వాడవద్దని వాటి వలన అనర్థాలు సంభవిస్తాయని తెలిపారు సేవించిన అమ్మిన కేసులు నమోదు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శరత్ చంద్రప్రకాష్ వైస్ ప్రిన్సిపాల్ కె శ్రీధర్ కస్తూరిబా స్కూల్ కోఆర్డినేటర్ వైఫ్ భార్గవి జూనియర్ కళాశాల గణిత ఉపన్యాసకులు ఐలయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న ఆలయంలో కొనసాగుతున్న కార్తీక దీపోత్సవాలు

**మల్యాల, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి, ఉత్సవాల్లో భాగంగా 5 వ రోజు శుక్రవారం శ్రీ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు, సాయంత్రం ఆలయంలో భజన కార్యక్రమంతో పాటు హనుమాన్ చాలీసా, పారాయణం ఆలయ వేద పాఠశాలకు చెందిన విద్యార్థులు భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు, అంతేకాకుండా ఆలయ అర్చకులు సిబ్బంది ఆధ్వర్యంలో కార్తీక దీపోత్స వం సందర్భంగా దీపాలను వెలిగించారు,

## శ్రీ చైతన్య కళాశాలలో ఘనంగా ఐక్యత దినోత్సవ వేడుకలు


చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150జయంతి సందర్భంగా ఐక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరెస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ , సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశాన్ని ఐక్యం చేయడంలో ఎంతో పాటు పడ్డాడని స్వాతంత్ర తెలంగాణ ఏర్పడడం లో తన కృషి ఎంతో ఉందని తెలిపారు. దేశాన్ని సంఘటితం చేయడంలో ఆయన చేసిన కృషికి కేంద్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును రాష్ట్రీయ ఏక్తా దివస్‌గా పరిగణించింది అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమాన్ని ఈ సంద ర్భంగా కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్య క్రమంలో కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్ కుమార్, వెంగళ హరిప్రసాద్, అధ్యాపక బృందం జగన్, రాజేశం, మోనిక, రేఖ, వందన, సతీష్, లావణ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## వాకర్స్ ట్రాక్ పనులకు నిధుల మంజూరుకు ఎమ్మెల్యే హామీ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాకర్స్ ట్రాక్ నిర్మాణం కోసం గతంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతిపత్రం అందజేయగా ఆయన స్పందించి 300000 గత నెలలో మంజూరు చేశారు ఈ సందర్భంగా మూడు లక్షల నిధులు సరిపోవడంలేదని ఐదు లక్షలు మంజూరు చేయాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఆయన సానుకూలంగా స్పందించి నిధుల మంజూరు కి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గుర్రం నీరజ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ మునిగాల సుధాకర్ గౌడ్ గుర్రం రమేష్ గౌడ్, గుంటి స్వరూప ముధం తిరుపతి గౌడ్‌వాకర్స్ క్లబ్ కమిటి సభ్యులు గుర్రం సంజీవరెడ్డి, మహేశుని మల్లేశం, దండె లింగన్న, దూస రాము, గుర్రం హన్మంతరెడ్డి, కటకం మల్లికార్జున్, బొల్లం సాంబమూర్తి, పెరుమండ్ల గంగయ్య, ముద్దం తిరుపతి, తొడుపునూరి లక్ష్మయ్య, యెలిగేటి నాగరాజు, వెంసాని రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల లో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

మల్యాల, ప్రభాతవార్త



మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా బ్లాక్ చౌరస్తాలోని సోనియమ్మ గుడి వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు, కార్యక్రమంలో మేక లక్ష్మణ్, తాళ్ల హరినాథ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఇమామ్, లక్ష్మీనారాయణ, మోత్కుల నరసయ్య ,రాజేశం, రవీందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు

## మల్యాల లో పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ ర్యాలీ

మల్యాల, ప్రభాతవార్త

ఒక్క మనసు, ఒక్క లక్ష్యం, ఒక్క దేశం, అదే ఐక్య భారత దేశం అని జాతీయ సుస్థిరతకు పాటుపడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో శుక్రవారం ఎస్ఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు జాతీయ ఐక్యత దినోత్సవం దినోత్సవాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు అంగడి బజార్ నుండి బ్లాక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు 2 కే రన్ నిర్వహించారు, కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ నాయకులతోపాటు యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు,



# మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థిపై జరిగిన దాడిని ఖండించిన బీజేవైఎం నాయకులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

వేములవాడ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో హిందూ విద్యార్థిపై మరో ముస్లిం విద్యార్థి దాడి చేయడాన్ని బీజేవైఎం నేతలు తీవ్రంగా ఖండించారు. బంగ్లాదేశ్ ప్రాంతానికి చెందిన కొందరు విద్యార్థులు వేములవాడ మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందారని ఆరోపిస్తూ దాడి జరిగిన తీరు తెలుసుకునేందుకు గురుకుల కళాశాల వద్దకు వెళ్లగా పోలీసులు బిజెపి నాయకులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులతో వారు మాట్లాడుతూ తాము కేవలం జరిగిన దాడిని తెలుసుకోవడానికి వచ్చామని తమను అనుమతించాలని కోరడంతో వారిని కళాశాలలోని ప్రిన్సిపాల్ వద్దకు అనుమతించారు. మైనార్టీ గురుకుల కళాశాలలో టీ తాగే సమయంలో విద్యార్థుల మధ్య గొడవ జరిగిందని దానిని అధ్యాపకులు అడ్డుకున్నారని ప్రిన్సిపాల్ వారికి తెలిపారు. అనంతరం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ బంగ్లాదేశ్ ప్రాంతానికి చెందిన కొందరు విద్యార్థులు వేములవాడ మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందారని ఆరోపించారు. అయితే చదువుకోడానికి తమకు అభ్యంతరం లేదు కానీ హిందూ విద్యార్థులపై వారు దాడులకు పాల్పడుతున్న కనీసం ప్రిన్సిపాల్ పట్టించుకోకపోగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నిరక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాడుతో స్వయంగా దాడికి వచ్చినట్లు ప్రిన్సిపాల్ చెబుతుండడం దురదృష్టకరమని అన్నారు.



ఖచ్చితంగా దాడికి పాల్పడిన ఇతర ప్రాంతాలకు చెందిన విద్యార్థులను తక్షణమే కళాశాల నుంచి తొలగించాలని, సదరు విద్యార్థులు సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కళాశాల అధ్యాపకులు ఈ విషయంలో నిరక్ష్యం వహిస్తే తప్పనిసరిగా మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం జరిగిన సంఘటనపై వేములవాడ పట్టణ పోలీసులకు కూడా వారు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు రాపల్లి శ్రీధర్, రేగుల సంతోష్ బాబు, పరమేష్ , తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ వార్త

## పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

◆ఏబీవీపీ నాయకుల డిమాండ్

◆వేములవాడ తెలంగాణ చౌక్‌లో

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ





వేములవాడ పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఏబీవీపీ నాయకులు దహనం చేశారు. కోరుట్ల బస్టాండ్ నుంచి తెలంగాణ చౌక్ వరకు సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను పాడెపై మోసుకు వచ్చి దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయలేదని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కడితే ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, ప్రజలను విద్యార్థులను మోసం చేసిందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్స్ విడుదల చేయకుంటే సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఏబీవీపీ కన్వీనర్ రాజు రావు, హాస్టల్స్ జిల్లా కన్వీనర్ కార్తీక్, సభ్యులు వికాస్, విద్యార్థులు ధనుష్, గణేష్, విజయ్, నగేష్,సుశాంత్, వినయ్, తదితరులు ఉన్నారు.

# సనుగులలో సర్దార్ పటేల్ జయంతి వేడుకలు

చందుర్తి అక్టోబర్ 31 ప్రభాతవార్త



చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో జాతీయ ఎక్తా దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్దార్ వల్లభభాయి పటేల్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖేష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయి పటేల్ భారత దేశ చరిత్రలో "ఉక్కు మనిషి"గా గుర్తించబడ్డారని స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి హోం మంత్రిగా ఆయన దేశంలోని చిన్న రాష్ట్రాలను ఏకీకృతం చేసి "ఒకే భారత్"గా మలచడంలో కీలక పాత్ర పోషించారన్నారు.దేశ ఐక్యతకు ఆయన చూపిన దృఢ సంకల్పం అందరికీ స్ఫూర్తి అని అన్నారు దేశ ఐక్యత,సమైక్యతకు సందేశాన్ని అందించారన్నారు. సర్దార్ పటేల్ నిర్ణయం, నిబద్ధత, నిజాయితీకి ప్రతీక. ఆయన చూపిన మార్గం భారత యువతకు శాశ్వత ప్రేరణ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, వంగ మాధవి, మాదారి నవ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# చందుర్తిలో పోలీసుల ఆధ్వర్యంలో 2 కే రన్

చందుర్తి అక్టోబరు 31 ప్రభాతవార్త



చందుర్తి పోలీసుల ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ నుండి అమరవీల స్థూపం మీదుగా రన్ ఫర్ యూనిటీ 2కే రన్ శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా చందుర్తి ఎస్సై రమేష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి ఏక్తాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి బాబా సాహెబ్ మహేష్ గీతే ఆదేశాల మేరకు 2కె రన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, అథ్లెట్స్, యువకులు, 108 సిబ్బంది పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్ సీనియర్ మహిళల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 2వ తేదీన మహిళల జిల్లాస్థాయి ఎంపిక పోటీలు జాబితాపూర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మనోహర్ చెన్ను వెంకటేష్ లు తెలిపారు ఆసక్తి గల క్రీడాకారులు పాఠశాలలో ఉదయం 9 గంటలకు హాజరుకావాలని సూచించారు.

# రన్‌ఫర్ యూనిట్ విజయవంతం

## సీఐ వెంకటేశ్వర్లు

కొనరావుపేట ప్రభాతవార్త



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కోనరావుపేట మండల కేంద్రంలో పోలీస్ వారి ఆధ్వర్యంలో బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా 2 రన్ నిర్వహించడం జరిగింది. అని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్దార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం లో భాగంగా ప్రజలకు పటేల్ చేసిన సేవలు తెలియజేయాలి అని, దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సైలు లక్ష్మణ్. తిరుమల్ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు నాయకులు గొట్టె రామ చంద్రం. బాలాజీ. సింగం ప్రసాద్. మాందాల శ్రీనివాస్. రాస రవీందర్ రెడ్డి. పోలీస్ సిబ్బంది, మండల యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాలు త్వరగా పూర్తి చేయాలి

## డిప్యూటీ సీఈవో మచ్చ గీత



కొనరావుపేట ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేయాలి అని డిప్యూటీ సీఈఓ. మచ్చ గీత అన్నారు శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 562 గృహాలు మంజూరయ్యాయని ఇందుకు మొత్తం 562 గృహాలుమంజూరయ్యాయని ఇందుకు 448 ఇల్లు నిర్మాణం చేపడుతున్నారు కానీ ఇప్పటివరకు నిర్మాణాలు త్వరగా పూర్తి కావడం లేదు వెంటనే పంచాయతీ కార్యదర్శులు మీ గ్రామాలలోని ఇల్లు కట్టుకునే వారికి త్వరగా బిల్లులు అందేలా చూసి పనులు చేపట్టి గృహప్రవేశాలు కూడా పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిద్ధరెడ్డి, సూపరింటెడ్ శంకర్ రెడ్డి హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండి దేశ అభివృద్ధికి కృషి చేయాలి

◆వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి

◆ఏక్తా దివాస్ సందర్భంగా వేములవాడలో 2కే రన్ ప్రారంభించిన ఏఎస్పి

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ఐకమత్యంతో ఉంటూ ముందుకు సాగాలని యువత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని వేములవాడ ఎస్పి శేషాద్రిని రెడ్డి అన్నారు ఏక్తా దివస్ సందర్భంగా వేములవాడ పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2 కె రన్ ను ప్రారంభించారు. వేములవాడ మల్లారం ఎక్స్ రోడ్ నుండి జర్మనీ గెస్ట్ హౌస్ చౌరస్తా వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థినిలు, పోలీసు సిబ్బంది, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# అన్నదాతని ఆగం చేసిన మొంథా తుఫాన్

◆ పంట పొలాలను పరిశీలించిన


◆రామగుండం బిజెపి ఇన్‌ఛార్జి సంధ్యారాణి

రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మొంథా తుఫాన్ ప్రభావంతో రామగుండం నియోజకవర్గ ప్రాంతంలోని పలు గ్రామాలలో నేలకొరిగిన పంటలను బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం రైతులను కలిసి మాట్లాడారు. పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షంతో నష్టపోయిన పంటలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి



నష్టపోయిన రైతులకు ఎకరానికి వచ్చే పంట దిగుబడిలో మొత్తానికి కనీస మద్దతు ధర రైతుకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన పంట నష్టం జరిగినప్పుడు రైతులకు భీమా అందడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్‌కి వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్, వేల్పుకొండ సంపత్, గొల్లూరి పురుషోత్తం, ఆలకుంట మల్లేష్, తీగుట్ల నవీన్, ఉప్పుల నీలయ్య, తోట మహేష్, మల్లెత్తుల శంకర్, సంతపురి మహేష్, జెట్పట్ తిరుపతి, పోరండ్ల నాగరాజు, శశి, మంత్రి సురేష్ తదితరులున్నారు.

## వరి పంట కోతలను చేపట్టరాదు

**జూలపల్లి మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష**

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలోని రైతులురాబోవు నాలుగు రోజులలో జిల్లాలో వర్షా సూచన ఉన్నందున రైతులు ఎవరు వరి పంట కోతలను చేపట్టరాదు అని మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష తెలిపారు.ఇదివరకే వరికోసిన రైతులు వడ్ల మీద టార్పల్లి న్ లను కప్పుకొని సంరక్షించుకోవాలి.ఐనను కూడా వడ్లు తడిచి పోతే సంబంధిత వ్యవసాయ శాఖా అధికారులకి తెలియజేయాలన్నారు.అధిక వర్షాల తరువాత వరి పంటను కాపాడు కొనే యాజమాన్య పద్ధతులు.వరి పంట వెంటనే గండ్లు పెట్టి పొలం నుండి నీరు తీసివేయాలి,పడి పోయిన వరి మొదల్ల లను లేపి/ నిలబెట్టి నాలుగు లేదా ఐదు మొదల్లను పడిపోకుండా కట్టలు కట్టుకోవాలి,పడిపోయిన వరి మొదల్ల పై నుండి నీరు పారినట్లే ఐతే,వరి గింజలు మొలకేత్తకుండా ఉప్పు ద్రావణం పిచికారీ చేసుకోవాలి,వరి గింజలు బాగా అరిన తరువాతే కోయాలి. ఎందుకంటే వడ్లు పంట మీదే బాగా ఆరుతాయి.దయచేసి హడావిడి గా కోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకోని వెళ్ళవద్దు.ఎందుకంటే మీ ధాన్యంలో తేమ శాతం 17 కంటే తక్కువ ఉంటేనే మీ వడ్లు కొనుగోలు కేంద్రంలో కొంటారు. పై యాజమాన్య పద్ధతులను పాటించి తమ పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష తెలిపారు.

## భారీ వర్షాలతో రైతులకు అపార నష్టం

**సింగల్ విండో మాజీ చెర్మన్ గుజ్జుల రాజిరెడ్డి**

ముత్తారం, ప్రభాతవార్త:

మొంథా తుఫాన్ ప్రభావం వల్ల కురిసిన భారీ వర్షాలతో రైతులకు అపార నష్టం జరిగిందని సింగల్ విండో మాజీ చెర్మన్ గుజ్జుల రాజిరెడ్డి అన్నారు. ముత్తారం మండలంలోని సర్వారం గ్రామంలో గల తన స్వగృహంలో శుక్రవారం ఆయన విలేకరుల మాట్లాడారు. భారీ వర్షాలకు వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయని, ఈదురు గాలుల ప్రభావానికి వరి పంట నేలకొరిగిందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మంథని నియోజక వర్గంలో ఏ ఒక్క గ్రామాన్ని ఈ విషయంలో సందర్శించకపోవడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ అధికారులు నష్టపోయిన రైతుల పంట పొలాల వైపు చూడటం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి అధికారులు రైతులు నష్టపోయిన పంటలను గుర్తించి ప్రభుత్వ పరంగా సహాయం అందేలా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జిఎల్ఎన్ రావు సర్దార్ వల్లాభాయ్ పటేల్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత సుమారు 500 సంస్థాలను దేశంలో విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లాభాయ్ పటేల్‌కే దక్కుతుందన్నారు. హైదరాబాద్ సంస్థానంను సైనిక చర్యల ద్వారా దేశంలో విలీనం చేయడంలో సర్దార్ వల్లాభాయ్ ఎనలేని కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ జె.రాజేశం, డిఆర్ ఎం.శివదాసు, ఎన్.పూర్ణచందర్, ఎం.వెంకటకృష్ణ రెడ్డి, ఎన్.లింగమూర్తి, కె.రుక్మ, ఎన్.జెరూషా, శ్రీనివాస్, పి.జయ, ఐ.బన్సిలాల్, డాక్టర్ ఆర్.చంద్రమోళి, సంపత్, రాజనర్సు తదితరులున్నారు.



## ఉల్లాసంగా ముత్తారంలో 2కె రన్

ముత్తారం, ప్రభాతవార్త:




ముత్తారం మండలంలో సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ పచ్చ జెండా ఊపి 2కె రన్‌ను ప్రారంభించారు. కేశనపల్లి వద్ద ప్రారంభమైన ఈ 2కె రన్ పోతారం ఎక్స్ రోడ్డు వద్ద ముగిసింది. ఈ రన్‌లో యువకులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## ఎల్ ఓ సి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామానికి చెందిన గాదె రాజన్న భార్య గాదె రాజవ్వ మోకాలి శస్త్ర చికిత్స కు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 1 లక్ష 50 వేల రూపాయలు విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు గంగన్న,గాదె రాజన్న,మోతే రాజన్న,ఏనుగుల రాజు,తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## మంథనిలో అక్రమ నిర్మాణం కూల్చివేత

మంథని రూరల్ ప్రభాతవార్త:



ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాన్ని శుక్రవారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. మంథని పరిధిలోని సర్వే నెంబర్ 314 ప్రభుత్వ భూమిలో ఓ మాజీ ప్రజా ప్రతినిధి అక్రమంగా భవన నిర్మించారని కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా విచారణ జరిపిన అధికారులు అక్రమ నిర్మాణంగా గు ర్తించి అక్రమంగా నిర్మించారని తేల్చారు. కలెక్టర్ ఆదేశాలతో శుక్రవారం ఉదయం రెవెన్యూ పోలీస్ అధికారులు జెసిబితో కూల్చి వేశారు.

## ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**◆యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్**

మంథని రూరల్ ప్రభాతవార్త:



భారతదేశ మొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంథని మండలంలోని గుంజపడుగు గ్రామంలో చిన్నారులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు.పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పలకలు, పుస్తకలు, పె న్నులు, పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బపల్లి గ్రామ యుత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాడిశెట్టి అనిల్, వలికొండ రాజేందర్,ఐద గట్టయ్య,తోకల రమేష్,తాళ్లపెల్లి ప్రశాంత్ గౌడ్, శ్రీకర్,ధర్మాజీ సాయికుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో రైతులకు అపార నష్టం

**సింగల్ విండో మాజీ చెర్మన్**

**గుజ్జుల రాజిరెడ్డి**

ముత్తారం, ప్రభాతవార్త:

మొంథా తుఫాన్ ప్రభావం వల్ల కురిసిన భారీ వర్షాలతో రైతులకు అపార నష్టం జరిగిందని సింగల్ విండో మాజీ ౘెర్మన్ గుజ్జుల రాజిరెడ్డి అన్నారు. ముత్తారం మండలంలోని సర్వారం గ్రామంలో గల తన స్వగృహంలో శుక్రవారం ఆయన విలేకరుల మాట్లాడారు. భారీ వర్షాలకు వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయని, ఈదురు గాలుల ప్రభావానికి వరి పంట నేలకొరిగిందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మంథని నియోజక వర్గంలో ఏ ఒక్క గ్రామాన్ని ఈ విషయంలో సందర్శించకపోవడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ అధికారులు నష్టపోయిన రైతుల పంట పొలాల వైపు చూడటం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి అధికారులు రైతులు నష్టపోయిన పంటలను గుర్తించి ప్రభుత్వ పరంగా సహాయం అందేలా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# కేర్ టేకర్ వద్దు అంటూ విద్యార్థినిల నిరసన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



కేర్ టేకర్ మాకు వద్దు అంటూ గొల్లపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు హాస్టల్ ముందు నిరసన వ్యక్తం చేసిన ఘటన గొల్లపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్ లో బోజన వసతులు సరిగా ఏర్పాటు చేయటం లేదని ఒక్కోసారి రాత్రుళ్ళు భోజనం సరిగా పెట్టలేదని అవేదన వ్యక్తం చేశారు. తినడానికి తిండి లేనివారు హాస్టల్లో ఉంటున్నారని అనటంతో పాటు అసభ్య పదజాలంతో దూసిస్తుందన్నారు. విద్యార్థినుల వద్ద నుండి ఫైన్ ల రూపం లో డబ్బులు కలెక్ట్ చేస్తుందని తెలిపారు. గతవారం క్రితం తాహాసిల్దార్ ఎం డి మజీద్, కేజీబీవీ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ ఆదర్శ పాఠశాల హాస్టల్ ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా సిబ్బంది, విద్యార్థినులు కేర్ టేకర్ సుజాత పై పిర్యాదు చేసినట్టు తెలిసింది. అనంతరం విద్యార్థినిలు, సిబ్బంది స్థానిక తహాసిల్దార్, ఎం ఇ వో, మరియు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. గత ఐదు రోజులుగా అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా కేర్ టేకర్ సెలవులో ఉండగా శుక్రవారం హాస్టల్ కు రావటంతో గమనించిన విద్యార్థులు కేర్ టేకర్ మాకువద్దు అంటూ సాయంత్రం పాఠశాల విడిచినానంతరం హాస్టల్ గేటు ముందు కూర్చుండి నిరసన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న తాహాసిల్దార్ వచ్చి విద్యార్థినిలతో మాట్లాడారు మాకు కేర్ టేకర్ వద్ద అంటూ భీష్మించి కూర్చున్నారు వినకపోవడంతో జాయింట్ కలెక్టర్ బిఎస్ లత విద్యార్థులతో మాట్లాడి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలపడంతో శాంతించారు. ఆదర్శ పాఠశాల హాస్టల్ ప్రత్యేక అధికారి పద్మ, ఎంఈఓ సత్యనారాయణ విద్యార్థులతో మాట్లాడి సముదాయించారు. విచారణ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఆర్ ఐ అనూష పాల్గొన్నారు.

## బెదిరింపు ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దు

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

ధర్మపురి, ప్రభాతవార్త

గుర్తు తెలియని వ్యక్తులు ధర్మపురి మున్సిపాలిటీ కార్యాలయం సిబ్బందిమని చెప్తూ, కొందరికి ఫోన్లు చేసి బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేశారని, అలాంటి బెదిరింపు ఫోన్ కాల్స్ కు పట్టణ ప్రజలు స్పందించవద్దని స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు నుండి శుక్రవారం మధ్యాహ్నం 12 గం .నుండి 2 గంటల వ్యవధిలో పట్టణంలోని కొందరి వ్యక్తులకు ఫోన్లు చేస్తూ, వెంటనే రూ. 2500 పంపించాలని, వాటికి సంబంధించి స్కానర్లు వాట్సాప్ కు పంపించారని తెలిపారు. వెంటనే డబ్బులు పంపించకుంటే కఠిన చర్యలు ఉంటాయని ఫోన్లో బెదిరించారని, దాంతో బాధితులు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి జరిగిన విషయాన్ని అధికారులకు వివరించారని కమిషనర్ పేర్కొన్నారు. తమ మున్సిపల్ సిబ్బంది నుండి ఎవరు ఫోన్ చేయలేదని, డబ్బులు అడగలేదని వారికి వివరించినట్టు తెలిపారు. సదరు గుర్తుతెలియని వ్యక్తులు 8332067220 నంబర్ నుండి ఫోను చేస్తూ బెదిరించారని, పట్టణ ప్రజలు ఈ నెంబర్ తో పాటు వేరే ఏ నెంబర్ నుండి అయినా ఫోన్ కాల్స్ చేసి బెదిరిస్తే స్పందించకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యంగా నిలిచింది

### సిఐ రాం నర్సింహారెడ్డి

ధర్మపురి, ప్రభాతవార్త




దేశం కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో త్యాగం చేశారని, ఆయన కృషితోనే భారతదేశం ఐక్యంగా నిలిచిందని సీఐ రాం నర్సింహరెడ్డి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు కిలోమీటర్ల పరుగు పందాన్ని నిర్వహించారు. ఉదయం వేళలో స్థానిక సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా వద్దకు స్థానికులు, యువకులు చేరుకోగా, సీఐ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సర్దార్ వల్లభాయ్ పటేల్ త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశ సేవలో పాలుపంచుకోవాలని సూచించారు. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం దేశ ఐక్యతకు ప్రతిగా నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు ఉదయ్ కుమార్, రవీందర్, పోలీస్ సిబ్బంది స్థానిక యువకులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా మేమున్నామంటూ...

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆపదలో ఉన్న వారికి అండగా మేమున్నాం అంటూ మానవత్వాన్ని చాటుతున్నారు మండలం లోని రాఘవపట్నం, గంగదేవిపల్లె గ్రామ ప్రజలు. ఆర్ జీ పి (రాఘవపట్నం)సేవాసమితి ఏర్పాటుచేసిన సేవా సంస్థ ద్వారా ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకుంటున్నారు. గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన వారు మృతి చెందితే వారి కుటుంబాలు ఆర్థిక భారంతో బాధపడకుండా అండగా మేమున్నామంటూ ఆర్థిక సహకారం అందిస్తున్నారు. రాగవపట్నం గ్రామానికి చెందిన శిరవేణి రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆర్జిపి సేవా సమితి ద్వారా గ్రామ ప్రజల నుండి సేకరించిన 60 వేల రూపాయలు, అదే గ్రామానికి చెందిన గాజ శంకరయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారికి 50వేల రూపాయలు ఇరువురి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్జిపి సేవా సమితి సభ్యులకు దాతలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక బాధలతో ఇబ్బంది పడుతున్న వారికి ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా వారికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని ఆర్థిక భారం పడకుండా ఆదుకున్నవారవుతారని ఆర్ జి పి సేవా సమితి సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్జిపి సేవా సమితి సభ్యులు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో జాతీయ ఐక్యత దినోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని గొల్లపల్లి పోలీస్ ఆధ్వర్యంలో రెండు కిలోమీటర్ల ఐక్యత పరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద నుండి గోవిందపల్లి అంబేద్కర్ విగ్రహ వరకు ఈ యొక్క ఐక్యత పరుగు కొనసాగింది ఈ కార్యక్రమంలో యువత ,పోలీస్ సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు. సర్దార్ పటేల్ దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఐక్యత సూత్రధారి అని ఆయన స్ఫూర్తితో సమాజంలో ఐక్యత సామరస్యం నెలకొల్పేలా ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యత తీసుకోవాలని అన్నారు. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం ద్వారా దేశభక్తిని ఐక్యతను యువతలో జాతీయ భావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని శాంతి భద్రతల పరిరక్షణతో పాటు జాతీయ స్ఫూర్తిని పోలీస్ శాఖ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. 2 కే పరుగులో అభి (సిలువకోడూర్)మొదటి స్థానం ,గొల్లపల్లికి చెందిన పడాల సుదర్శన్ రెండవ స్థానం, జడల రాము మూడవ స్థానంలో విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు, ఇతరులు పాల్గొన్నారు.




# ధర్మపురి వార్త



## బదిలీపై వెళ్లిన ఎంపీడీవోకు ఆత్మీయ సన్మానం

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండలంలో ఎంపీడీవోగా 20 నెలల పాటు విధులు నిర్వహించి బదిలీపై కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలానికి వెళ్లిన శ్రీనివాస్ రెడ్డికి మండల పరిషత్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు శుక్రవారం ఆత్మీయ సన్మానం నిర్వహించారు. గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపీడివో గా ఉద్యోగం సాధించి పెగడపల్లి మండలంలో ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన ప్రేమ్ సాగర్ ను మండల పరిషత్ సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, మండల పరిషత్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆనంద్ కుమార్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఎంపీ ఓ శశి కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు వరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, సంధి మల్లారెడ్డి, పూసాల తిరుపతి, అమీర్ శెట్టి లక్ష్మీనారాయణ, తాటిపర్తి శోభారాణి, మందపల్లి అంజయ్య, చెట్ల కిషన్, శ్రీరామ్ అంజయ్య, సుంకే దుర్గాప్రసాద్, ఏపీవో అనిల్, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, కారో బార్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన అధికారులు

పెగడపల్లి, ప్రభాతవార్త:



గత రెండు రోజుల నుండి అకాల వర్షాలు కురవడంతో నష్టపోయిన పంటను శుక్రవారం అధికారులు పరిశీలించారు. మండలంలోని రాజారాం పల్లి, లేగలమర్రి, ఏడు మోటల పల్లి, రామ్ బద్రుని పల్లి గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని, అకాల వర్షాలతో నష్టపోయిన పంటను తాసిల్దార్ ఆనంద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఏవో శ్రీకాంత్ పరిశీలించారు. పంట నష్టం పై ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని అధికారులు తెలిపారు. నష్టపోయిన పంటకు నష్టపరిహారం, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేలా మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్, ఏఈఓ అక్షయ్, నాయకులు ఓరు గల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, చెట్ల కిషన్, లింగంపల్లి మహేష్, మిట్టపల్లి రాజేందర్ రెడ్డి రైతులు తదితరులు ఉన్నారు.

## పౌరులందరూ సమానులే

పెగడపల్లి, ప్రభాతవార్త:

పౌరులందరూ సమానులేనని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని నంచర్ల గ్రామంలో అధికారులు శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ మాట్లాడుతూ పౌరులందరూ సమానులేనని, అంటరానితనం రూపుమాపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జమున, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, గ్రామ యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# పంటలు నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్రంలో గత కొంత కాలంగా అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు సతమతమవుతున్న తరుణంలో రెండు రోజుల క్రితం ఒక్కసారిగా పెనుభూతంలా రైతాంగంపై విరుచుకుపడిన మొంథా తుఫాన్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా నష్టపోయిన రైతాంగాన్ని సమగ్ర సర్వే జరిపి తక్షణమే రైతులను ఆదుకోవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేసారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, శంకరపట్నం మండలాలలో వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన పంట పొలాలను కల్వల ప్రాజెక్టు మత్తడిని కవిత స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో తూ తూ మంత్రంగా కాకుండా ఒక గుంటభూమిలో రైతుపంటనష్టం తప్పిపోకుండా వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న నష్టపోయిన పంటలను సర్వే జరిపి తక్షణమే ఎకరాన 50వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేసారు. మొదట కవిత హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అంతకుముందు హుజురాబాద్ శివారు ప్రాంతాలలో వరదల వల్ల నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి, రైతులను ఓదార్చారు. తక్షణమే ప్రభుత్వం పంట నష్టం నిధులు విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేసారు. కల్వల ప్రాజెక్టు మత్తడి ప్రాజెక్టు కొట్టుకుపోయి మూడు సంవత్సరాలు గడుస్తున్న చిత్తశుద్ధిలేని ప్రజాప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనే రిపేర్ల కోసం 70కోట్ల నిధులు విడుదల చేయాడాన్ని కవిత గుర్తు చేసారు. ప్రభుత్వం మారడంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉందన్నారు. కల్వల ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం హుజురాబాద్, మానకొండూర్ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని కోరుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ రెండు నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు ఎక్కడ మరమ్మత్తులు చేయిస్తే ఎవరికి పేరు వస్తుందోనట్లుగా అంటిముట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు కవిత ఆరోపించారు. హుజురాబాద్ పాత తాలూకా ప్రాంతంలో ఆరువేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు వందలాది రైతు కుటుంబాలు ఆదారపడి జీవిస్తున్నాయన్నారు. తక్షణమే ప్రభుత్వం కల్వల ప్రాజెక్టు పనులను సీరియస్‌గా తీసుకుని గతంలో ఇచ్చిన జీవోను పాస్ చేయాలని డిమాండ్ చేసారు. రాజకీయాలకు అతీతంగా రైతుల శ్రేయస్సే ధ్యేయంగా కల్వల ప్రాజెక్టు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. మొంథా తుఫాన్ కారణంగా తెలంగాణ రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్, ఖమ్మం రైతులకు మాత్రమే ఎకరాకు 10వేలు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతుందని, అది సరైన చర్య కాదని, రాష్ట్ర వ్యాప్తంగా పంటలు నష్టపోయిన అన్ని జిల్లాలలో రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కవిత డిమాండ్ చేసారు. చేతికొచ్చిన పంటలు, నష్టపోయిన రైతులు కంటనీరు పెడుతున్నారని, ఎద్దు ఎడ్చిన ఎవుసాయం.. రైతు కన్నీరు పెట్టిన రాజ్యం ఎక్కడ బాగుపడలేదన్నారు. కరీంనగర్ జిల్లాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఫీల్డ్ మీదకు పంపించి నష్టపోయిన ప్రతి పంటకు పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కవిత విజ్ఞప్తి చేసారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన వంతుగా కేంద్ర ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించాలని కవిత డిమాండ్ చేసారు. కల్వల ప్రాజెక్టుపై సుమారు 200మత్స కారులు ఆధారపడి జీవిస్తున్నారని, వారు ఉపాధి కోల్పోయారని వారు ఇప్పటికైన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణలు చొరవ తీసుకోవాలని కవిత డిమాండ్ చేసారు.

# నరక కూపాలుగా గురుకులాలలు..

- ◆శ్రీవర్షిత మృతిపై ప్రభుత్వ సమగ్ర విచారణ జరిపించాలి
- ◆ఎంపి ఈటల రాజేందర్ డిమాండ్
- ◆నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలం ముగిసిన నేటికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం ఆ శాఖ నిర్వీర్యమైపోయిందని, ప్రభుత్వ గురుకులాలు నరక కూపాలుగా మారాయని, ఎందుకు గురుకులాలలో విద్యార్థులు చనిపోతున్నారో..? ప్రభుత్వం చిత్తశుద్ధితో సిట్ ఏర్పాటు చేసి సమగ్ర న్యాయవిచారణ జరిపించాలని మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. శుక్రవారం రాత్రి హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మృతి చెందిన శ్రీవర్షిత కుటుంబాన్ని ఎంపి ఈటల రాజేందర్ ఆమె ఇంటికి వెళ్లి తలిదండ్రులను పరామర్శించారు. వంగర గురుకుల బాలికల పాఠశాలలో ఒక మెరిట్ విద్యార్థినీగా పాఠశాల నాయకురాలిగా తోటి విద్యార్థులకు ఆదర్శంగా ఉన్న విద్యార్థినీ తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడిన గంట సేపటికే ఎందుకు ఆత్మహత్య చేసుకుందో.. న్యాయ విచారణ జరిపించాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. ప్రభుత్వ బలహీన వర్గ గురుకులాలలో కనీసం మౌళిక సదుపాయాలు లేకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ పాములు, తేళ్లు, ఎలుకలు కర్చి విద్యార్థులు ఆసుపత్రులవుతున్న సంఘటనలు కోకొల్లాలుగా కనిపిస్తున్నాయని, ఇది ప్రభుత్వ పట్టింపులేని తనానికి నిదర్శనమని ఈటల రాజేందర్ ఎద్దేవ చేసారు. అంతకుముందే శ్రీవర్షిత చిత్రపటానికి పూలు చల్లి ఘనంగా నివాళులు అర్పించారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో 110 మంది విద్యార్థులు పలు రకాల గురుకుల పాఠశాలలో మృత్యువాత పడ్డారని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సరైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు. అన్ని రంగాలతో పాటు విద్యారంగంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వంగర గురుకుల పాఠశాలలో విద్యార్థినీ శ్రీవర్షిత మృతిపై సిట్ ఏర్పాటు చేసి, న్యాయ విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీ వర్షిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు.

**◆నష్టపోయిన రైతులకు పంటల పరిహారం అందించాలి**

గత మూడు రోజుల క్రితం మొంథా తుఫాన్ వల్ల హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణంగా ఆదుకోవాలని ఎంపి ఈటల రాజేందర్ రాంపూర్ గ్రామంలో డిమాండ్ చేసారు. ఎకరాన వరి పంటకు 25వేల రూపాయలు, మక్కజొన్నకు 25వేల రూపాయలు, పత్తికి 40వేల రూపాయలు రైతులకు పరిహారం చెల్లించాలని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం జాప్యం చేయకుండా వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారుల చేత సమగ్ర సర్వే నిర్వహించి రైతుల ఖాతాలలో సొమ్ములు జమచేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. అంతకుముందే జూపాక, రాంపూర్, కనుకులగిద్దె ప్రాంతాలలో రాత్రి వేళ పంటలు నష్టపోయిన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈటల రాజేందర్ వెంట బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీరాం శ్యాం, ఎర్రబెల్లి సంపత్‌రావు, బండి కళాదర్, మల్లేష్, ఉడ్గుల మహేందర్, కర్జాకర్‌లతో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల వెంటనే పూర్తి చేయాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా అధికారులు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండలంలో విస్తృతంగా ఆకస్మికంగా పర్యటించారు ఈ సందర్భంగాఓదెల ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాలు, ఓదెల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీబీవీ లను కలెక్టర్ తనిఖీ చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మండలంలో పెండింగ్ ఉన్న 105 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి బేస్మెంట్ స్థాయికి తీసుకుని రావాలని అన్నారు. లబ్ధిదారులు పెట్టుబడి పెట్టేందుకు అవకాశం లేని నిరుపేదలు ఉంటే మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ లక్ష రూపాయల రుణాలు అందించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి ఇసుక సమస్యలు, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ అధికారులకు తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ట్రేని డిప్యూటీ కలెక్టర్ వనజ, ఓదెల తహసిల్దార్ ధీరజ్ కుమార్,ఎంపిడిఓ తిరుపతి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ఉత్సాహభరితంగా 2కె రన్

పెద్దపల్లి, ప్రభాతవార్త:




సర్దార్ వల్లా భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఏక్తా దివాస్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన 2కె రన్ శుక్రవారం ఉత్సాహ భరితంగా కొనసాగింది. ముఖ్య అతిథిగా పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి పుల్ల కరుణాకర్ హాజరై పచ్చ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ 2కె రన్‌లో పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ, సిఐ కొండ ప్రవీణ్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ పురుషోత్తం, ఎస్ఐలు జె.లక్ష్మణ్ రావు, బుద్దె మల్లేష్, నరేష్ తదితరులున్నారు. స్థానిక ఐటిఐ వద్ద నుండి అయ్యప్ప టెంపుల్, అమన్ నగర్, జెండా చౌరస్తా వరకు 2కె రన్ జెండా చౌరస్తా వరకు ఈ రన్ కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలు పంచుకోవడమే కాకుండా స్వాతంత్ర్యానంతరం దేశంలోని వందలాది సంస్థానాల నుంచి ఉద్భవించిన ప్రతిఘటనను తనదైన శైలిలో పరిష్కరించి సంస్థానాలన్నింటిని దేశంలో విలీనం చేసి దేశాన్ని ఒకే తాటి పైకి తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేశారని అన్నారు. దేశాన్ని ఒకే జాతిగా నిలబెట్టిన ఘనత సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్‌దని తెలిపారు. స్వాతంత్ర్యోద్యమ సంఘటనలను, స్వాతంత్ర్యానంతరం పెల్లుబికిన దేశ విభజనా శక్తులను, రేగిన అల్లర్లను, సద్దుమణిగించి, దేశంలో విలీనం చేసి అఖండ భారతాన్ని నిలబెట్టడానికి సర్దార్ పటేల్ చేసిన కృషిని వివరించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ఈ దేశ పురోగాభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని ఆకాంక్షి ంచారు.

# నేర నియంత్రణ, శాంతి భద్రత పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నెలవారీ నేర సమీక్ష సమావేశం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్ లో శుక్రవారం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారుఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో నేరాల , విచారణ వ్యవస్థను వేగవంతం చేయడం, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించడం వంటి అంశాలపై విస్తృతంగా సమీక్ష చేశారు. ప్రతి కేసు విచారణ నాణ్యతతో పాటు సాక్ష్యాధారాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యతగా తీసుకొని కోర్టుల్లో దోష నిరూపణ రేటును పెంచేలా కృషి చేయాలి అన్నారు. మహిళా భద్రత, మత్తుపదార్థాల నివారణ , చోరీలు వంటి అంశాలపై క్షుణ్ణంగా విశ్లేషించారు. ప్రతి స్టేషన్‌లో విజిబుల్ పోలీసింగ్ పెంచాలని, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి నమ్మకం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల్లో అవగాహన కల్పించడంలో సైబర్ టీములు చురుకుగా పనిచేయాలని సూచించారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు.



## ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం

.బీర్ పూర్ ప్రభాత వార్త.





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగుర్ గ్రామం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న దేవి రెడ్డి నారాయణరెడ్డి ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఘనంగా ఉపాధ్యాయుల అంతా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయురాలు హేమలత మాట్లాడుతూ తమంత కలిసి పని చేసిన జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఏదేమైనా దేవి రెడ్డి నారాయణరెడ్డి తో పాఠశాలకు ఉన్న అనుబంధం అమితమైంది అని ఉద్యోగ విరమణ లోటు తీర్చలేనిదని ఏదో ఒక రోజు అందరూ రిటైర్మెంట్ కావాల్సిందే అన్నారు. తదుపరి జీవితం ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నట్టు తెలిపారు. మండల విద్యాధికారి నాగభూషణం మాట్లాడుతూ పాఠశాలకు ఉపాధ్యాయులు గా తన సబ్జెక్టు తో పాటూ అన్ని తరగతులకు అన్ని సబ్జెక్టులను బోధిస్తూ పాఠశాల లో అందరితో కలిసి మెలిసి ఉంటూ అత్యుత్తమ బోధన కనబరిచి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంలో ఉత్తమ శ్రేణి పాస్ కావడంలో చేసిన కృషి అమోఘమని తెలిపారు. ఏది ఏమైనా నారాయణరెడ్డి పాఠశాలలో లేని లోటు తుంగూరు పాఠశాలకు పూడ్చలేనిదని ధన్యవాదములు తెలిపారు. పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు నారాయణరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధం తీర్చలేనిదని జీవితంలో ఏదో కోల్పోయిన బాధ కలుగుతుందని పాఠశాలలో ఉన్న విద్యార్థులు తన కుటుంబ సభ్యులుగా పిల్లలుగా కలిసిపోయారని ఏది ఏమైనా ఈ పాఠశాలలో గడిపిన క్షణాలు మధుర అనుభూతులు జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని తనకు సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రజిత, జనార్ధన్, అక్షయ్, శైలజ, మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యరాజ్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన జడ్జి గణేష్

ఓదెల ,ప్రభాతవార్త:



కేజీబీవీ పాఠశాలను సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జ్ కంజురిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ డి గణేష్ ఆకస్మికంగా సందర్శించినారు ఈ సందర్భంగా విద్యార్థినిలతో సంభాషించారు విద్యార్థినులను మెనూ సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు వెంటనే సార్ స్పందించి డార్మెటరీ పనులు వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ అలాగే ఇంజనీర్ తో చెప్పారు. విద్యార్థినిలు చాలా సంతోషించారు ఈ విసిట్ సందర్భంలో పాఠశాలలో ఎస్ ఓ జ్యోతి పాఠశాల అధ్యాపక బృందం సిబ్బంది ఉన్నారు జడ్జి వెంట ఎస్సై దికొండ రమేష్ ఉన్నారు.

## మానకొండూరులో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూరు మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ దేశ ప్రధా ని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవీంద్ర చారి మాట్లాడుతూ.. పేదలకు న్యాయం జరిగిందంటే కాంగ్రెస్తోనే అన్నారు. భారత దేశ మహిళ మొదటి ప్రధానిగా ఇందిరాగాంధీ ప్రజలకు ఎంతో సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయంలో పారిశుద్ధత తొలగింపు

వార్త కథనానికి స్పందన

ప్రభాతవార్త కొనరావుపేట



ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధత అనే శీర్షిక శుక్రవారం ప్రభాతవార్తలో ప్రచురించగా స్పందించిన తాసిల్దార్ వరలక్ష్మి ఎంపీడీవో సింగ్ల రెడ్డి లు కార్యాలయం చుట్టూ ఉన్న పారిశుద్ధతను తొలగించారు కార్యాలయ లో ఇలాంటి పారిశుద్ధత లోపించకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు కార్యాలయం ముందు చెత్త వేయడానికి ప్రత్యేక కుండీలను ఏర్పాటు చేస్తామని పరిశుద్ధతను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు చేపడతామని అన్నారు

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన హరీష్ రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:

మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవలే స్వర్గస్తులైన సందర్భంగా హైదరాబాద్‌లోని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి, రామగుండం బిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, తాజా మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణ రెడ్డి, రవి నాయక్, బూరుగు వంశీకృష్ణ, మెరుగు చంద్రమోలి, మాడిశెట్టి రవి, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, రామస్వామి, బొట్ల పోషం, అల్లి గణేష్, నడిపల్లి సాయి, అతహరుద్దీన్, ఎరగోళ్ళ శ్రీనివాస్ తదితరులున్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వ్కై భారత్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం అయ్యింది. జిల్లాలోని వివిధ మండలాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ సురేష్, సిఐ కొండపాక ప్రవీణ్ హాజరై వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ ముత్యాల రవీందర్. కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ కరుణాకర్ రెడ్డి, చెస్ సెక్రటరీ శ్రీనివాస్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి పోటీలు ప్రారంభించారు. వాలీబాల్ 20 జట్లు, కబడ్డీ 18 జట్లు, మహిళా విభాగంలో కబడ్డీ 10 జట్లు, వాలీబాల్ 6 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో మై భారత్ పెద్దపల్లి యువజన వాలంటరీ మహేష్, యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక నితిన్, రాకేష్, రాహుల్, శేఖర్, ఇర్ఫాన్, ఇలియాస్, పిడిలు సునీల్ కుమార్, రాజశేఖర్, రవితేజ, చందు తదితరులున్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఐక్యతా యాత్ర

సర్దార్ వల్ల బాయ్ పటేల్ 150వ జయంతి

**చిగురుమామిడి, ప్రభాత వార్త:** సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా చిగురుమామిడి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఐక్యతా యాత్ర కార్యక్రమం శుక్రవారం రోజున ఘనంగానిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని విస్ డం హై స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 350 మంది విద్యార్థులు ఐక్యత, జాతీయ ఏకతా అనే సందేశాలతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు చిగురుమామిడి ఎస్సై ఆర్ సాయికృష్ణ తెలిపారు. జాతీయ భద్రత, చట్టసూక్షణ, ప్రజా అవగాహన ఐక్యత అనే విలువలను ప్రతిబింబించే ఈ కార్యక్రమం స్థానిక ప్రజలలో విశేష స్పందనను రేకెత్తించింది. ఇందులో స్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గొల్లపల్లిలో జాతీయ ఐక్యత దినోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యత దినోత్స వం పురస్కరించుకొని గొల్లపల్లి పోలీస్ ఆధ్వర్యంలో రెండు కిలోమీటర్ల ఐక్యత పరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద నుండి గోవిందపల్లి అంబేద్కర్ విగ్రహ వరకు ఈ యొక్క ఐక్యత పరుగు కొనసాగింది ఈ కార్యక్రమంలో యువత ,పోలీస్ సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు. సర్దార్ పటేల్ దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఐక్యత సూత్రధారి అని ఆయన స్ఫూర్తితో సమాజంలో ఐక్యత సామరస్యం నెలకొల్పేలా ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యత తీసుకోవాలని అన్నారు. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం ద్వారా దేశభక్తిని ఐక్యతను యువతలో జాతీయ భావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని శాంతి భద్రతల పరిరక్షణతో పాటు జాతీయ స్ఫూర్తిని పోలీస్ శాఖ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. 2 కే పరుగులో అభి (సిలువకోడూర్)మొదటి స్థానం , గొల్లపల్లి కి చెందిన పడాల సుదర్శన్ రెండవ స్థానం, జడల రాము మూడవ స్థానంలో విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు, ఇతరులు పాల్గొన్నారు

## బుగ్గారం నూతన ఎంపిటివోకు సన్మానం

బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతనంగా నియామకమైన శ్రీ లీ.సుమంత్ సార్ బాధ్యతలు చేపట్టడం జరిగింది కావున బుగ్గారం మండల కరోబార్లు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరా గాంధీ జీవితం మార్గదర్శకం

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రాణ త్యాగం చేసిన ఉక్కు మహిళ ఇంద్ర గాంధీ అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుఇందిరా భవన్ నుండి పాత బస్టాండ్ వరకుకాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొ ని ర్యాలీఇందిరా గాంధీ విగ్రహానికిపూల మాలలు వేసి నివాళులు అర్పించిమాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు..కార్యకర్తలు..ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి..జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో స్వర్గీయ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులుఇందిరా భవన్ నుండి పాత బస్టాండ్ వరకు కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, ర్యాలీగా తరలివెళ్లి ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు ఇందిరా భవన్లో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి,మోనం పాటించి, నివాళులు అర్పించారు. ఇందిరా గాంధీ అమర్ రహే.. మా.. బేటా కా బలిదాన్ యాది కరే గా హిందుస్థాన్.. కాంగ్రెస్ పార్టీ..జీవన్ రెడ్డి జిందాబాద్అంటూ నినాదాలు చేశారు.

## మున్సిపల్ ఉద్యోగి పదవి విరమణ



మానకొండూర్, ప్రభాతవార్త

మండల పరిధిలోని లలితాపూర్ గ్రామానికి చెందిన ఆరేపల్లి లచ్చయ్య కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగ పదవి విరమణ శుక్రవారం పొందారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగి గా ఆరెపల్లి లచ్చయ్య 45యే ళ్లుగా పబ్లిక్ హెల్త్ వర్కర్ గా ప్రజలకు సేవలు అందించాలని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. ముందుగా పదవి విరమణ పొందిన లచ్చయ్యకు ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.